


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 157 | కర్నూలు | ఆదివారం, ఆగస్టు 17, 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

## రూ.11,000 కోట్లతో హైవే ప్రాజెక్టులను ప్రారంభించనున్న మోదీ




న్యూఢిల్లీ: దేశ రాజధానిలో రెండు కీలకమైన నేషనల్ హైవే ప్రాజెక్టులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారంనాడు ప్రారంభించనున్నారు. ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంలో మెరుగైన కనెక్టివిటీ, రోడ్లపై రద్దీని తగ్గించేందుకు ఈ కీలక ప్రాజెక్టులను ఉద్దేశించారు. సుమారు రూ. 11,000 కోట్ల విలువైన ఈ రెండు ప్రాజెక్టులను రోహిణిలో సుమారు 12.30 గంటలకు ప్రధానమంత్రి ప్రారంభించనున్నారు. అనంతరం అక్కడి వేదక నుంచి ప్రసంగిస్తారు.ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే ఢిల్లీ సెక్షన్, అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్-ఎఎ ప్రాజెక్టులు ప్రభుత్వ సమగ్ర ప్లాన్‌లో భాగంగా ప్రారంభమవుతున్నాయి. దేశరాజధానిలో మెరుగైన అనుసంధానం, ప్రయాణ సమయాన్ని తగ్గించడం, ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో రద్దీని తగ్గించడం ఈ ప్రాజెక్టుల ముఖ్యోద్దేశం. 10.1 కిలోమీటర్ల పొడవైన ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే ఢిల్లీ సెక్షన్ రూ.5,360 కోట్లతో డవలప్ చేయనున్నారు. ఈ సెక్షన్‌తో యశోభూమి, బ్లూ లైన్, ఆరెంజ్ లైన్, బిజ్‌వాసన్ రైల్వే స్టేషన్, ద్వారక క్లస్టర్ బస్ డిపోలకు కనెక్టివిటీ ఉంటుంది.కాగా, 10 కిలోమీటర్ల స్ట్రెచ్‌లో 5.9 కిలోమీటర్లు శివ మూర్తి ఇంటర్‌సెక్షన్ నుంచి ద్వారకా సెక్టార్-21కు అనుసంధానమవుతుంది. 4.2 కిలోమీటర్ల స్ట్రెచ్ ద్వారకా సెక్టార్-21 నుంచి ఢిల్లీ-హర్యానా బోర్డర్ వరకూ అనుసంధానమవుతుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 19 కిలోమీటర్ల పొడవైన ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే హర్యానా సెక్షన్‌ను 2024 మార్చిలో ప్రారంభించారు.

## ఉచిత బస్ టికెట్‌తో సెల్ఫీ పంపండి: లోకేశ్




అమరావతి,ఆగస్ట్16( రాష్ట్రంలో మహిళా సాధికారత ఎలా ఉందో ప్రపంచానికి చాటుదామని విద్య, ఐటీ- శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఉచిత బస్సు టికెట్‌తో సెల్ఫీ దిగి ట్యాగ్ చేయాలని మహిళలను కోరారు. సురక్షితంగా.. గౌరవంతో కూడిన ఉచిత బస్సు ప్రయాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ మహిళకు కల్పిస్తోందని వెల్లడించారు. మహిళలకు కల్పిస్తున్న ప్రతి ఉచిత బస్సు టికెట్ ఆశ, స్వేచ్ఛ, గౌరవంతో కూడినదని వ్యాఖ్యానించారు. ఇది స్వాతంత్య్రం, సమానత్వంతో కల్పించిన అవకాశం అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్త్రీ శక్తి, ఉచిత బస్సు ప్రయాణ పథకంతో మహిళలకు సాధికారత కల్పించడం గర్వంగా ఉందని మంత్రి లోకేశ్ అన్నారు.

## బిల్లులపై రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించే అధికారం కోర్టుకు ఉండదన్న కేంద్రం



న్యూఢిల్లీ, ఆగస్టు 16 : బిల్లుల ఆమోదం విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు కోర్టు గడువు విధించటం అనే అంశంపై కేంద్రం స్పందించింది. అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు, రాష్ట్రపతి నిర్దిష్ట గడువులోగా ఆమోదించేలా కోర్టులు వారిని నిర్దేశించవచ్చా? అన్నదానిపై సుప్రీంకోర్టు నోటీసులకు కేంద్రం బదులిచ్చింది. బిల్లులపై రాష్ట్రపతి, గవర్నర్ల ఆమోదానికి గడువు విధించే అధికారం కోర్టుకు ఉండదని కేంద్రం.. సుప్రీంకోర్టుకు విన్నవించింది. కొన్ని అంశాల్లో కోర్టులు జోక్యం చేసుకుంటే రాజ్యాంగపరంగా గందరగోళం తలెత్తే అవకాశం ఉందని కేంద్రం తెలిపింది. బిల్లుల అంగీకారం అంశంలో కొన్ని సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పేర్కొంది. బిల్లులపై గడువు విధింపుతో రాష్ట్రపతి, గవర్నర్ల అత్యున్నత స్థానాన్ని తగ్గించినట్లు అవుతుందని కూడా కేంద్రం అభిప్రాయపడింది. ఆ రెండు స్థానాలు ప్రజాస్వామ్య పాలనకు ఉన్నత ఆదర్శాలు అని చెప్పిన కేంద్రం.. వారి విధుల్లో ఏవైనా లోపాలు ఉంటే న్యాయ జోక్యాల కంటే.. రాజ్యాంగపరమైన యంత్రాంగం ద్వారా సరిదిద్దాలని సుప్రీంకు కేంద్రం తెలిపింది.

## బలహీనపడ్డ అల్పపీడనం



విశాఖపట్నం,ఆగస్ట్16(ఆఎన్ఎ): అల్పపీడనం బలహీనపడడంతో ఆంధ్రాలో పలుచోట్ల వర్షాలు కురుస్తాయి. దీంతో జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. ఒడిశా-ఉత్తరాంధ్ర ప్రాంతాల మధ్య అల్పపీడనం బలహీనపడిందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. విశాఖ మీదుగా తూర్పు మధ్య బంగాళాఖాతంలో రుతుపవనాల ద్రోణి కొనసాగుతోందని పేర్కొన్నారు. దీని ప్రభావంతో ఆదివారం ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తాలో చాలా చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొన్నారు. గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని తెలిపారు.

## 1 కోటి ఉద్యోగాలు, కంపెనీలకు ఉచితంగా భూమి.. సీఎం కీలక ప్రకటన



న్యూఢిల్లీ: ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీహార్ రాజకీయాలు హాట్ హాట్?గా కొనసాగుతున్నాయి. ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రధాన పార్టీల నేతలు పోటీ పడుతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా సీఎం నితీష్ కుమార్ కీలక ప్రకటన చేశారు. రాష్ట్ర యువత కోసం ఒక కోటి ఉద్యోగ అవకాశాలతోపాటు పారిశ్రామిక వృద్ధిని ప్రోత్సహించే పథకాలను ప్రకటించారు. 2020లో మొదలైన సాత్ నిశ్చయ్-2 కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే 50 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించామని సీఎం నితీష్ ప్రస్తావించారు. ఇప్పుడు వచ్చే 5 ఏళ్లలో 1 కోటి ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇవి కేవలం మాటలు మాత్రమే కాదని, పని చేసి చూపించడానికి తీసుకున్న నిర్ణయమని నితీష్ కుమార్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. దీంతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా కంపెనీలు పెట్టే వారికి పలు రకాల ప్రోత్సాహక పథకాలను ప్రకటించారు.

## 30 ఏళ్లుగా ఏపీలో ఉగ్రవాదులు.. అరెస్ట్ చేసిన ఐబీ అధికారులు

సత్యసాయి: జిల్లా కేంద్రంలో ఉగ్ర కదలికలతో తెలుగు రాష్ట్రాలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాయి. అయితే.. ఇప్పటికే ఉగ్రవాది నూర్ మహమ్మద్ షేక్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు ఏపీలో ఉగ్ర కదలికలపై నిఘావర్గాలు, ఏపీ పోలీసులు ఫోకస్ పెట్టారు.

**ఇంకా ఉగ్రవాదులు ఉన్నారు..** ధర్మవరంలో నూర్ మహమ్మద్ షేక్‌ను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. మహమ్మద్‌కు పాకిస్తాన్‌కు చెందిన జైషే మహమ్మద్ అనే ఉగ్రవాద సంస్థతో లింకులు ఉన్నట్లు ఇంటెలిజెన్స్ బ్యూరో(ఐబీ) గుర్తించింది. భారతదేశంలో నిషేధించిన ఉగ్రవాద సంస్థలకు చెందిన వాట్సప్ గ్రూపుల్లో సభ్యుడిగా ఉన్నట్లు ఐబీ అధికారులు పేర్కొన్నారు. ముస్లిం యువతను అతడు ఉగ్రవాదం వైపు మళ్లిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఆన్లైన్ కాల్స్ ద్వారా పాకిస్తాన్‌లోని జైషే మహమ్మద్, ఇతరులతో మాట్లాడినట్టు వివరించారు. అలాగే.. ఏపీలో ఇస్లామిక్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా(సీమీ) ఉగ్రవాద సంస్థతో సంబంధాలు ఉన్న స్టూడెంట్స్‌ను గుర్తించినట్లు అధికారులు చెప్పారు.

**ఏసీ మెకానిక్‌లుగా ఉగ్రవాదులు..** ఏప్రిల్ 25న పది మంది అనుమానితులను నిఘా వర్గాలు గుర్తించాయని ఐబీ అధికారులు తెలిపారు. విజయవాడలో నలుగురు.. శివారు ప్రాంతాల్లో మరో ఆరుగురిని గుర్తించినట్లు చెప్పుకొచ్చారు. ఏసీ మెకానిక్లుగా, మసీదుల దగ్గర భిక్షాటన, బడ్డీకొట్లలో పనులు చేస్తూ.. సీమీకి పని చేస్తున్నారని పేర్కొన్నారు. జులై 2న అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో ఇద్దరు ఉగ్రవాదులను అదుపులోకి తీసుకున్నట్లు గుర్తు చేశారు. 30 ఏళ్ల నుంచి ఈ ప్రాంతంలోనే మకాం వేసి ఉన్నట్లు ఇంటెలిజెన్స్ బ్యూరో గుర్తించినట్లు చెప్పుకొచ్చారు.




**తెరవెనక కుట్రలు..** రాయచోటిలోని కొత్తపల్లి ప్రాంతంలో ఇళ్ల అద్దెకు తీసుకుని చీరల వ్యాపారం చేసుకుంటున్న సోదరులు అబూబకర్ సిద్ధిఖీ, మహమ్మద్ అలీ తెరవెనక భారీ బాంబు పేలుళ్లకు కుట్ర చేసినట్లు ఐబీ అధికారులు వెల్లడించారు.

## రాహుల్ విమర్శలకు స్పందించనున్న ఇసి

### మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించే ఛాన్స్


### రాహుల్ విమర్శలకు చెక్ పెట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘం





న్యూఢిల్లీ,ఆగస్ట్16 ): రాహుల్ విమర్శలకు చెక్ పెట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్దం అవుతోంది. కర్ణాటక, బిహార్ సహా దేశంలో అనేక చోట్ల ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా విపక్ష నేతలు ఎన్నికల సంఘాన్ని లక్ష్యంగా చేసుకున్న విషయం తెలిసిందే. ఈ విమర్శలకు చెక్ పెట్టేందుకు ఈసీ సిద్ధమైనట్లు- తెలుస్తోంది. ఓట్ల చోరీ ఆరోపణల వేళ.. ఆదివారం సమావేశం నిర్వహించనున్నట్లు- సమాచారం. బిహార్‌లో రాహుల్ గాంధీ 'ఓటు- అధికార యాత్ర'ను ప్రారంభించనున్న రోజే ఈ సమావేశం ఏర్పాటుకు ముందుకు రావడం గమనార్హం. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే సమయంలో తప్ప.. ఇతర అంశాలపై ఎన్నికల సంఘం అధికారికంగా విలేకరుల సమావేశం నిర్వహించడం చాలా అరుదు. ఆదివారం నిర్వహించనున్న మీడియా సమావేశం వెనుక అసలు కారణాన్ని వెల్లడించనప్పటికీ.. కొంతకాలంగా ఈసీపై వెల్లువెత్తుతున్న ఆరోపణలకు సంబంధించినదని అధికారులు తెలిపారు. ప్రతిపక్షాలు 'ఓటు- చోరీ' అనే పదాన్ని పదే పదే వినియోగించడాన్ని ఈసీ ఇప్పటికే తప్పుపట్టింది. తప్పుడు కథనాలకు కారణమయ్యే ప్రచారాన్ని చేసే బదులు ఆధారాలు చూపించాలని పేర్కొంది. బిహార్‌లో ఓట్ల ప్రత్యేక సమగ్ర సవరణ, ఓట్ల చోరీపై ప్రతిపక్షాలు కొంతకాలంగా పెద్దఎత్తున ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కర్ణాటక, మహారాష్ట్ర, హరియాణాల్లో ఓట్లు- చోరీకి గురయ్యాయని రాహుల్ గాంధీ ఇటీవల ఆరోపించారు. కర్ణాటకలోని ఒక్క మహాదేవపుర నియోజకవర్గంలోనే లక్ష ఓట్ల చోరీ జరిగిందన్నారు. ఈ ఆరోపణలకు లిఖితపూర్వంగా డిక్లరేషన్ ఇవ్వాలని ఎన్నికల సంఘం కోరింది.

## ఫొటోగ్రఫీ పోటీల్లో సందేశాత్మకచిత్రాలు

### పలువురు ఫోటో గ్రాఫర్ల చిత్రలను అభినందించిన కలెక్టర్




విజయవాడ,ఆగస్ట్16(ఆ÷-ఎన్ఎ): ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీల్లో ఔత్సాహిక ఫొటోగ్రాఫర్లు పంపిన ఛాయాచిత్రాలు ప్రతిఒక్కరిలో ఆలోచనలు రేకెత్తించేలా ఉన్నాయని.. ప్రతి ఛాయా చిత్రం కళాత్మక సందేశాన్ని అందిస్తున్నాయని.. పోటీల్లో గెలుపొందిన విజేతలకు అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మిశ తెలిపారు. ప్రపంచ



ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీల్లో గెలుపొందిన విజేతల వివరాలను శనివారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కలెక్టరేట్‌లో ఆయన ఛాంబర్ నందు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్లలో నైపుణ్యాన్ని మరింత పెంచడంతో పాటు- వారిని ప్రోత్సహించేందుకు ఫొటోగ్రఫీ పోటీ-లను నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రెస్ ఫొటోలతో మూడు విభాగాల్లో పోటీ-లు నిర్వహించడం జరిగిందన్నారు.

# సంపాదకీయం

## ఇక జియో పొలిటికల్ షిఫ్ట్..

రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు అంటూ ఉండరంటారు కదా.. అయితే ఇది కొన్ని సందర్భాల్లో దేశాలకూ వర్తిస్తుంటుంది. ప్రత్యర్థిగా భావిస్తున్న దేశాలతోనే జట్టుకట్టే పరిస్థితి ఉండొచ్చు. ఇప్పుడు భారత్ ? చైనా బంధం చూస్తుంటే ఇదే నిజమనిపిస్తోంది. ఓవైపు ట్రంప్ దూకుడు భారత్, చైనాకు చాలానే కలిసి వస్తోంది. జియోపొలిటికల్ షిఫ్ట్ అనేది ఒకటి ఉంటుంది. ట్రంప్ కారణంగా ఇది వర్కవుట్ అవుతోంది. భారత్ చైనా మధ్య స్నేహబంధం. ఒక నమ్మకం సరికొత్త బంధానికి పునాది వేస్తుంది. ఒక అవకాశం.. సత్సంబంధాలను పెంచుతుంది. ఒక అవసరం కలిసి నడిచేలా చేస్తుంది. ఇది ఇప్పుడు భారత్ చైనాకు వర్తిస్తుంది. ఎందుకంటే 2020లో గాల్వన్ లోయలో ఘర్షణ తర్వాత కథ అంతా మారిపోయింది. దూరం పెరిగింది. అయితే ఆ దూరం ఎప్పుడూ అలాగే ఉండదు కదా. ఇటీవలి పరిస్థితులు కలిసి వచ్చాయి. రెండు దేశాల మధ్య మళ్లీ కొత్తబంధం చిగురించేలా చేశాయి. భారత ఉత్పత్తులపై ట్రంప్ 50 శాతం టారిఫ్ లు విధించిన తర్వాత ఈ రెండు దేశాలు దగ్గరవుతున్నాయని ఇప్పుడు అనుకుంటున్నారు. అయితే మార్చిలో చైనాపై 20 శాతం ట్రంప్ టారిఫ్ లు విధించినప్పుడే చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ కలిసి నడుద్దామని పిలుపునిచ్చారు. అమెరికా ఓవరాక్షన్ కు చెక్ పెట్టేందుకు, పవర్ పాలిటిక్స్ ను అడ్డుకునేందుకు కలిసి పని చేద్దామన్నారు. అప్పటి నుంచే భారత్ ? చైనా మధ్య పరిస్థితులు అనుకూలించడం మొదలైంది. చెప్పాలంటే మొదట ఒక మెట్టు చైనానే దిగింది. ఆగస్ట్ 18న చైనా విదేశాంగ మంత్రి రాక. ఆగస్ట్ 18న చైనా విదేశాంగ మంత్రి వాంగ్ ఢిల్లీకి వస్తున్నారు. జాతీయ భద్రతా సలహాదారు దోవల్ తో భేటీ అవుతారు. ఈనెల 31న ప్రధాని మోడీ చైనా పర్యటన కంటే ముందుగానే ఈ పరిణామం చోటు చేసుకుంటుండడం ఆసక్తికరంగా మారుతోంది. ఎందుకంటే మాట్లాడుకునేవి చాలా ఉన్నాయి. పరిష్కరించుకునేవీ ఉన్నాయి. సో ఇటీవలి కాలంలో భారత్ చైనా ప్రతినిధులు, ప్రభుత్వ వర్గాల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు నడుస్తున్నాయి. రాజకీయంగా పరస్పర విశ్వాసం పెంచుకోవడం, సహకారాన్ని విస్తరించడం ఇవన్నీ రెండు దేశాల మధ్య బంధాన్ని మరో లెవెల్ కు తీసుకెళ్లేలా కనిపిస్తున్నాయి ట్రంప్ టారిఫ్ లకు చెక్ పెడుదామని చైనా ముందుకు రావడం, ప్రధాని మోడీ ఏడేళ్ల తర్వాత చైనాకు వెళ్లాలని డిసైడ్ అవడం, సరిహద్దు వాణిజ్యం మళ్లీ ప్రారంభించాలని అనుకోవడం, బార్డర్ లో పెట్రోలింగ్ విధానాన్ని పునరుద్ధరించడం, డైరెక్ట్ ఫ్లైట్ సర్వీసులు తిరిగి ప్రారంభించాలనుకోవడం, చైనీస్ పౌరులకు టూరిస్టుల వీసాల మంజూరుపై ముందడుగు పడడం, చైనా కంపెనీల పెట్టుబడుల నిబంధనలను సడలించాలనుకోవడం ఇవన్నీ కీలక పరిణామాలుగా కనిపిస్తున్నాయ్. సరిహద్దు వాణిజ్యం మళ్లీ మొదలు పెట్టేలా చర్చలు. ఓవరాల్ గా చూస్తే భారత్ చైనా మధ్య సరిహద్దు వాణిజ్యం, ద్వైపాక్షిక సంబంధాల్లో మెరుగుదల కనిపిస్తోంది. ముఖ్యంగా 2020 గల్వాన్ ఘర్షణ తర్వాత ఏర్పడిన ఉద్రిక్తతల నుంచి రిలీఫ్ కనిపిస్తోంది. ఈ సంబంధాలు పెరగడంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య విధానాలు, భారత్‌పై విధించిన అధిక టారిఫ్ లు కీలకంగా మారాయి. ఫస్ట్.. 2020లో గల్వాన్ ఘర్షణ తర్వాత నిలిపేసిన సరిహద్దు వాణిజ్యాన్ని పునఃప్రారంభించేందుకు చర్చలు జరుగుతున్నాయి. ఈ ట్రేడ్ ఉత్తరాఖండ్ లిపులేఖ్ పాస్, హిమాచల్ ప్రదేశ్ షిప్కీ లా పాస్, అలాగే సిక్కిం నాథు లా పాస్ ఇలా మూడు హిమాలయన్ సరిహద్దుల ద్వారా జరుగుతుంది. ఈ సరిహద్దు వాణిజ్యం విలువలో చిన్నదైనప్పటికీ రెండు దేశాల మధ్య సామాజిక ఆర్థిక సంబంధాలను మెరుగుపరచడంలో కీ సిగ్నల్ గా ఉంది. సో ఇది త్వరలో ప్రారంభించాలనుకోవడంపై చైనా రియాక్ట్ అయింది. ఈ వాణిజ్యంతో సరిహద్దు ప్రాంత వాసుల లైఫ్ క్వాలిటీని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నది చైనా. 2020కి ముందున్న పెట్రోలింగ్ విధానం పునరుద్ధరణ. భారత్ చైనా మధ్య దౌత్యపరమైన పురోగతి కూడా కనిపిస్తోంది. 2024 అక్టోబర్‌లో కుదిరిన ఒప్పందంతో 2020కి ముందు ఉన్న పెట్రోలింగ్ విధానాన్ని పునరుద్ధరించారు. ఐదేళ్ల తర్వాత ఇదొక కీలక ముందడుగుగా మారింది. అటు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆగస్టు 31న షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ ? సాఅూ సమ్మిట్ కోసం చైనాకు వెళ్లనున్నారు. ఏడేళ్ల తర్వాత చైనా పర్యటనకు మోడీ వెళ్తుండడం ఇదే తొలిసారి. ఈ టైంలో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో భేటీ జరగనుంది. అటు 2020 నుండి నిలిపేసిన డైరెక్ట్ ఫ్లైట్ సర్వీసులు తిరిగి ప్రారంభం కానున్నాయి. రెడీగా ఉండాలని విమానయాన సంస్థలకు కేంద్రం సూచించింది కూడా. చైనాతో భారత్‌కు 85 బి. డాలర్ల వాణిజ్య లోటు. సో ఈ ప్రయత్నాలన్నీ ఆర్థిక దౌత్య సంబంధాలను బలోపేతం చేయడంలో కీలక ముందడుగుగా మారుతాయి. వాణిజ్యం, చర్చలను తిరిగి ప్రారంభించడం ద్వారా రెండు దేశాలు ఉద్రిక్తతలను తగ్గించడానికి సహకారాన్ని పెంచుకోవడానికి ఉపయోగపడనున్నాయి. అటు వాణిజ్య బంధంపైనా ఫోకస్ పెడుతున్నాయి. 2023-24లో భారత్‌కు చైనా అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. ద్వైపాక్షిక వాణిజ్యం 118.4 బిలియన్ డాలర్లకు చేరుకుంది. అయితే ఇండియా 85 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటును ఎదుర్కొంటోంది.

# చంద్రబాబు నాయకత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి

**కర్నూలు మార్కెట్ యార్డు నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం రాష్ట్రంలో పేరొందేలా మార్కెట్ యార్డును తీర్చిదిద్దాలి.. రాష్ట్ర మంత్రి టి.జి భరత్**





కర్నూలు, ఆగస్టు 16 (శ్రీచక్ర): సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతోందని రాష్ట్ర మంత్రి టి.జి భరత్ అన్నారు. శనివారం కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా మార్కెట్ యార్డు సెక్రటరీ విజయలక్ష్మి.. ఛైర్మన్‌గా గోల్కొండ అజ్మత్ బీతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఆ తర్వాత వైస్ ఛైర్మన్ శేషగిరి శెట్టి, డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడారు. తనను నమ్ముకున్న క్యాడర్‌కు తప్పకుండా న్యాయం చేస్తానని చెప్పారు. టిడిపి మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్ హమీద్ తన గెలుపు కోసం కృషి చేశారన్నారు. ఆయనకు ఇచ్చిన మాట ప్రకారం అజ్మద్ బీ కి ఛైర్మన్ పదవి ఇవ్వడం జరిగిందన్నారు. అన్నీ కలిసి రావడం వల్ల ఈ కొత్త కమిటీ ఏర్పడిందన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన సమయంలో ఎంత ఆనందం కలిగిందో.. ఈ ఛైర్మన్ పదవి వీరికి రావడం వల్ల అంతే సంతోషంగా ఉందని మంత్రి చెప్పారు. కొత్త కమిటీకి ఆయన శుభాకాంక్షలు తెలియజేసి.. మార్కెట్ యార్డు అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆయన కోరారు. గతంలో ఈ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, డైరెక్టర్ల పోస్టులు డబ్బులకు అమ్ముకునే వారన్నారు. తన దగ్గర అలాంటివి ఉండవన్నారు. కష్టపడిన వారికి తప్పకుండా న్యాయం చేస్తానని చెప్పారు. కర్నూలు ప్రజలకు సేవ చేసేందుకు తాను రాజకీయాల్లోకి వచ్చినట్లు చెప్పారు. తమను ముస్లింలకు దూరం చేసేందుకు కొందరు కుట్రలు పన్నుతారన్నారు. తాము మాత్రం కుల, మత బేధాలు లేకుండా అందరినీ ఒకేలా చూస్తామన్నారు. ఇందుకు నిదర్శనమే ముస్లిం అయిన అజ్మద్ బీకి ఛైర్మన్ పదవి రావడం అన్నారు. ప్రజలు ఇది గుర్తుంచుకోవాలని మంత్రి చెప్పారు. తమ ప్రభుత్వం ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే మరోవైపు రాష్ట్రాన్ని అభివృద్ధిని చేస్తుందన్నారు. తమ ప్రభుత్వం మరో రెండు దశాబ్దాల పాటు ఇలాగే కొనసాగితే ప్రజలు కోరుకున్నవన్నీ నెరవేర్చుతామన్నారు. చంద్రబాబు నాయుడు లాంటి విజనరీ లీడర్ ఇంకెక్కడా దొరకరని చెప్పారు. చంద్రబాబు నాయకత్వం, ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రానికి ఎంతో అవసరమని తెలిపారు. ఇక ప్రతిపక్ష పార్టీ నాయకులకు ఎలా మాట్లాడాలో ఇప్పటికీ తెలిసిరాలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వయస్సును ఉద్దేశించి చేస్తున్న వ్యాఖ్యలు ఎంతో బాధాకరమన్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌కు భారీగా పెట్టుబడులు వస్తున్నట్లు తెలిపారు. రిలయన్స్ కంపెనీ 1600 కోట్లతో పెట్టుబడులు పెడుతోందన్నారు. ఇప్పటికే ఉన్న జైరాజ్ ఇస్పాట్ స్టీల్ ఫ్యాక్టరీ కూడా తమ వ్యాపారాన్ని విస్తరించబోతుందన్నారు. ఈ ప్రాంత వాసులకు తప్పకుండా ఇక్కడ ఉద్యోగావకాశాలు దక్కుతాయని మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ ఆకెపోగు ప్రభాకర్, బొందిలి కార్పొరేషన్ ఛైర్మన్ విక్రమ్ సింగ్, టిడిపి నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, జనసేన నాయకులు అర్షద్, బీజేపీ నాయకులు సూర్య, టిడిపి మైనారిటీ సిటీ ప్రెసిడెంట్ హమీద్, కార్పొరేటర్లు, బూత్ ఇంచార్జ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## కలిసి సాగుదాం కాకినాడలో కలుద్దాం జేఏసీ నాయకులు





రామచంద్రపురం, ఆగస్టు 16 (శ్రీచక్ర) అన్ని రాజకీయ పార్టీలు ఉద్యోగ సంఘాలు ప్రజాప్రతినిధులు అందరూ కలిసి పోరాటం చేసి కాకినాడ జిల్లాలో కలుద్దామని పిలుపునిచ్చారు. శనివారం రామచంద్రపురం పట్టణంలోని చే లికాని రామారావుభవనంలో న్యాయవాది మాగాపు అమ్మిరాజు ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు .ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ భౌగోళికంగా కాకినాడ పట్టణానికి దగ్గరలో ఉందని రామచంద్రపురం కాకినాడ జిల్లాలో కొనసాగితే ఇక్కడ ప్రజలకు సౌలభ్యంగా ఉంటుందని విద్య వైద్య తదితర సౌకర్యాలు కాకినాడ తో రామచంద్రపురం ప్రజలకు ముడిపడి ఉన్నాయని అన్నారు సహజ సరి హద్దులా ఆధారంగా గోదావరి ఆవల ఉన్న అమలాపురం కోనసీమ జిల్లాలో రామచంద్రపురం కొనసాగించడం భవ్యం కాదని గోదారి అవతల గోదావరి ఇవతల అనే సెంటిమెంట్ ఆధారంగా కూడా కాకినాడకు చేరువైన ఈ ప్రాంతాన్ని కాకినాడ జిల్లాలో కొనసాగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గరిగిపాటి సూర్యనారాయణ రామచంద్రపురం మార్కెట్ యార్డ్ ఛైర్మన్ అక్కల రేశ్వంత రాయ్ కంచుమర్తి బాబురావు సీనియర్ న్యాయవాది బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉండవల్లి గోపాలరావు పిడిఎస్యు నాయకుడు సిద్దు మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లిడి హరినాధ రెడ్డి సత్యనారాయణ జి చిట్టిబాబు సిపిఐ నాయకులు పెద్దిరెడ్డి రాము ప్రజా సంఘాల నాయకులు వెంటపల్లి భీమశంకరం నాయుడు మాస్టర్ కడలి రాంపండు ఏ జి పి లకాని పద్మ కమల కుమారి మహిళ సిపిఐ నాయకురాలు శారదా దేవి అహమ్మద్ ఆర్ది కాన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోట శ్రీనివాసరావు నారపరెడ్డి బలరాం గొల్లపల్లి కృష్ణ నల్ల బ్రదర్స్ అంబటి కృష్ణ ను న్న చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.


## బడుగు బలహీన వర్గాల కోసం వాజ్పయి ఎనలేని కృషి

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది**



కాజులూరు, ఆగస్టు 16( శ్రీచక్ర) భారతరత్న,దేశ మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్పేయి బడుగు బలహీన వర్గాల కోసం ఎనలేని కృషి చేసారని, భారతీయ జనతా పార్టీ అంత్యోదయ సిద్ధాంతాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లిన నాటి బిజెపి నేత వాజ్పేయి అని అన్నారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రమైన కాజులూరులో అటల్ బిహారీ వాజ్పేయి వర్ధంతి సందర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు పుణ్యమంతుల శివాజీ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు బిజెపి సీనియర్ నేత బండారు సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, జిల్లా పార్టీ సూచన మేరకు ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబాబు మాట్లాడుతూ, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి అనేక కొత్త పద్ధతులను తీసుకువచ్చి పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎనలేని కృషి చేసి దేశ ప్రజల గుండెల్లో గొప్ప నాయకునిగా కీర్తి గడించారన్నారు. మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ మాట్లాడుతూ ఆయన హయాంలో భారత కీర్తి పదాకాన్ని ఎగరవేసిన గొప్ప దార్శనికులు వాజ్పేయి అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా నాయకురాలు తలాటం అమ్మాజీ, మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి శ్రీనివాస్,, మండల ప్రధాన కార్యదర్శిలు వాసంశెట్టి రామకృష్ణ, నిమ్మన రాజేష్, మండల ఓబీసీ మోర్చ అధ్యక్షులు జక్కా శ్రీనివాసరావు, ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు గుండారం శ్రీను మండల యువ నాయకులు పుణ్యమంతుల నరేంద్ర,, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల కోసం వాజ్పయి ఎనలేని కృషి. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది





కాజులూరు, ఆగస్టు 16( శ్రీచక్ర) భారతరత్న,దేశ మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్పేయి బడుగు బలహీన వర్గాల కోసం ఎనలేని కృషి చేసారని, భారతీయ జనతా పార్టీ అంత్యోదయ సిద్ధాంతాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లిన నాటి బిజెపి నేత వాజ్పేయి అని అన్నారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రమైన కాజులూరులో అటల్ బిహారీ వాజ్పేయి వర్ధంతి సందర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు పుణ్యమంతుల శివాజీ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు బిజెపి సీనియర్ నేత బండారు సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, జిల్లా పార్టీ సూచన మేరకు ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబాబు మాట్లాడుతూ, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి అనేక కొత్త పద్ధతులను తీసుకువచ్చి పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎనలేని కృషి చేసి దేశ ప్రజల గుండెల్లో గొప్ప నాయకునిగా కీర్తి గడించారన్నారు. మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ మాట్లాడుతూ ఆయన హయాంలో భారత కీర్తి పదాకాన్ని ఎగరవేసిన గొప్ప దార్శనికులు వాజ్పేయి అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా నాయకురాలు తలాటం అమ్మాజీ, మండలఉపాధ్యక్షులు పోలిశెట్టి శ్రీనివాన్,, మండల ప్రధానకార్యదర్శిలు వాసంశెట్టి రామకృష్ణ, నిమ్మన రాజేష్, మండల ఓబీసీ మోర్చ అధ్యక్షులు జక్కా శ్రీనివాసరావు, ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు గుండారం శ్రీను మండల యువ నాయకులు పుణ్యమంతుల నరేంద్ర,, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న మంత్రి సుభాష్, గొల్లపాలెంలో ఉట్టి కొట్టి సందడి చేసిన మంత్రి






కాజులూరు, ఆగస్టు 16(శ్రీచక్ర) రామచంద్రపురం నియోజవర్గం కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామంలో శనివారం జరిగిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పాల్గొన్నారు. మంత్రి సుభాష్ రాకతో ఆ గ్రామంలో సందడితోపాటు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణ ఆలయం వద్ద ఏర్పాటుచేసిన ఉట్టి కొట్టే కార్యక్రమంలో మంత్రి సుభాష్ ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. పిల్లలు, గ్రామ ప్రజలు, యువకులు, కూటమి పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఉట్టుకొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రజలందరికీ ఎంతో ఇష్టమైన కృష్ణాష్టమి పండుగ ఘనంగా నిర్వహించడం ఆనందకరమన్నారు. అప్పట్లో శ్రీకృష్ణుని అల్లరి తట్టుకోలేక పాలు,పెరుగు ఉట్టిలో పెట్టి చేతికి అందకుండా పైన దాచుకునేవారని, అయినా సరే తన స్నేహితులతో వెళ్ళి పాలు, పెరుగు దొంగిలించి తినేవాడని, అందుకే ఉట్టి బాగా ప్రాశస్త్యం పొందింది అన్నారు. ప్రజలంతా ఆనందంగా, సుఖ సంతోషాల తో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. పిల్లల ధరించిన శాస్త్రీయ దుస్తులు, శ్రీకృష్ణ,గోపికల వేషధారణలు కనుల విందుగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న హౌసింగ్ ఏఈ శ్రీ నివాస్

కాజులూరు, ఆగస్టు 16 (శ్రీచక్ర)79 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా కాజులూరు మండలంలో హౌసింగ్ ఏఈ గా పని చేస్తున్న పి. శ్రీనివాస్ కి జిల్లా ఉత్తమ సేవా పురస్కారం దక్కింది. దీంతో కాకినాడ నందు శుక్రవారం జరిగిన స్వతంత్ర వేడుకల్లో రాష్ట్రఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, చేతులు మీదుగా ఉత్తమసేవాపురస్కార,ప్రశంసాపత్రాన్ని శ్రీ నివాస్ అందుకున్నారు. విధి నిర్వహణలో శ్రీనివాస హౌసింగ్ లబ్ధిదారులకు చేసిన సేవలకు గాను గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది. తన కృషికి ,మండలంలో ప్రజలు సహకారం కారణంగానే ఈ పురస్కారం పొందానని తెలుపుతూ, శ్రీ నివాస్ అందరికీ ఈసందర్భంగా కృతజ్ఞతలుతెలియజేసారు. ఈ సందర్భంగా మండల పరిధిలో శ్రీనివాస్ కు పలువురు అభినందనలు తెలియజేశారు.



# సర్దార్ గౌతు లచ్చన్న అణగారిన వర్గాలకోసం చేసిన సేవలు మరువలేనివి: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు, ఆగస్టు 16 (శ్రీచక్ర): స్వాతంత్ర్య సమర యోధుడు సర్దార్ గౌతు లచ్చన్న అణగారిన వర్గాలకోసం చేసిన సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు..శనివారం సర్దార్ గౌతు లచ్చన్న జయంతిని పురస్కరించుకుని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో వారి చిత్రపటానికి జిల్లా కలెక్టర్, వివిధ సంఘాల ప్రతినిధులు పూలమాల వేసి నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యద్యమం లో కీలకంగా వ్యవహరించిన సర్దార్ గౌతు లచ్చన్న జయంతిని ఏటా అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు.1909 ఆగస్టు 16న శ్రీకాకుళం లోని బారువలో ఓ పేద కల్లుగీత కార్మిక కుటుంబంలో ఆయన జన్మించారన్నారు. మెట్రిక్యులేషన్ చదువుతుండగానే 21వ ఏట గాంధీజీ పిలుపుతో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారన్నారు.. పలు ఉద్యమాలలో పాల్గొన్న గౌతు లచ్చన్న అనేకసార్లు జైలు శిక్ష అనుభవించారన్నారు..సమాజంలోని పేద, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని, ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రిగా ప్రజలకు సేవలందించారన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో వారు చూపిన పోరాట పటిమ యువతకు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ప్రసూన, గౌడ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు టీడీపీ బీసీ సెల్ స్టేట్ సెక్రటరీ కాసాని మహేష్ గౌడ్, రవి శంకర్ గౌడ్, రాజశేఖర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సంతోష్ గౌడ్, శేఖర్ గౌడ్,మల్లికార్జున గౌడ్, గౌడ్ సేన సంఘం నాయకులు,బీసీ సంఘం నాయకులు, రాంబాబు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోట్ల



డోన్, ఆగస్టు 16 (శ్రీచక్ర): డోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.25, 61,419/-ఇరవై ఐదు లక్షల అరవై ఒకటి వేల నాలుగు వందల పందొమ్మిది రూపాయలు) విలువైన చెక్కులు మరియు ఎల్ ఓ సిలను లబ్ధిదారులకు శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను స్వయంగా అందజేశారు. లబ్ధిదారులు ముఖ్యంగా ఆరోగ్య సంబంధిత అవసరాల కోసం నిధులు పొందినట్టు తెలియజేయబడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, “ప్రజల అవసరాలను ప్రభుత్వ స్థాయిలో గుర్తించి, అవసరమైన సాయాన్ని అందించడం మా బాధ్యత. ముఖ్యమంత్రి సహాయ నిధి వంటి పథకాల ద్వారా బాధితులకు ఉపశమనం కలిగించేందుకు మా ప్రయత్నం కొనసాగుతుంది,” అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం కోట్ల విజయభాస్కర్ రెడ్డి జయంతి

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల




డోన్, ఆగస్టు 16 (శ్రీచక్ర): డోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. శనివారం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత కోట్ల విజయభాస్కర్ రెడ్డి105వ జయంతిను పురస్కరించుకొని ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహానేత కోట్ల విజయభాస్కర్ రెడ్డి ప్రజాసేవా స్ఫూర్తి తరతరాలకూ మార్గదర్శకంగా నిలుస్తుంది. ప్రజల పట్ల ఆయన చూపిన అంకితభావం ఎప్పటికీ చిరస్మరణీయమే. రక్తదానం ఒక మహత్తరమైన సేవ. ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయుక్తం అవుతాయి” అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ జయంతి వేడుకలు :నగరంలో భారీ ర్యాలీ





కర్నూలు, ఆగస్టు 16 (శ్రీచక్ర): శ్రీకృష్ణ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. శనివారని కర్నూలు నగరం కలెక్టరేట్ నుండి నంద్యాల చెక్పోస్ట్ శ్రీకృష్ణుని ఆలయం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. మన ప్రపంచ గురువు, ప్రపంచ పరమాత్ముడు అయినటువంటి శ్రీకృష్ణ జయంతి ఉత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో, శ్రీకృష్ణుని భజన పాటలతో, కోలాటాలతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో యాదవ ప్రముఖులు, హిందూ బంధువులు మొదలగు వారందరూ పాల్గొనడం జరిగింది. తదనంతరం ఉట్టి కార్యక్రమము మరియు యాదవుల సమావేశము నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యాదవ ప్రముఖులు డాక్టర్ బాల మద్దయ్య యాదవ్, ‌ లక్కీ టు రాం పుల్లయ్య యాదవ్, నరసింహులు యాదవ్, డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరావు యాదవ్ , ఆదర్శ విద్యాసంస్థల అధినేత, డాక్టర్ హరికిషన్ యాదవ్, యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అయ్యన్న యాదవ్, బిజెపి నాయకులు శ్రీరామ్ యాదవ్, నాగరాజు యాదవ్, మద్దిలేటి యాదవ్, లక్ష్మీనారాయణ యాదవ్, టిడిపి నాయకులు ప్రభాకర్ యాదవ్,ఎవిఐఎస్‌రాజుయాదవ్‌యాదవ్,విజయలక్ష్మి యాదవ్, మరియు ఉత్సవ కమిటీ గౌరవాధ్యక్షులు జేవీ కృష్ణయ్య యాదవ్ మరియు సభ్యులు శేఖర్ యాదవ్ ,నాగేశ్వరావు యాదవ్ ,తిక్కన యాదవ్, శ్రీధర్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్ , మరియు యాదవ నాయకులు వరుణ్ యాదవ్, రెడ్ క్రాస్ శ్రీనివాసులు యాదవ్ , ఓంకార్ యాదవ్, వార్డెన్ రాముడు యాదవ్, రాము యాదవ్ , రవి ప్రకాష్ యాదవ్ పాల్గొన్నారు.

# శ్రీకృష్ణాష్టమి సందర్భంగా ఘనంగా గోపూజ కార్యక్రమాలు





కర్నూలు, ఆగస్టు 16 (శ్రీచక్ర): శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలోని నాలుగు కేంద్రాల్లో గోపూజ కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకృష్ణుడికి ఎంతో ప్రీతికరమైన గోవులను పూజిస్తే శ్రీకృష్ణుడి అనుగ్రహానికి పాత్రులవుతారు అనే విశ్వాసంతో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఈ కార్యక్రమాలు నిర్వహించినట్లు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. కల్లూరు మండలం, పెద్దటేకూరులోని శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి దేవస్థానం మరియు గోశాల, ఆదోని మండలం, సలకలకొండ గ్రామంలోని శ్రీకృష్ణ మందిరం, నంద్యాల పట్టణం, పద్మావతి నగర్ లోని శ్రీకృష్ణ మందిరం, కోవెలకుంట్ల మండలం రేవనూరు గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంల యందు ఈ కార్యక్రమాలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆలయ నిర్వహకులు గోశాలల నిర్వహకులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అర్హులుగా ఉన్నప్పటికీ గాను దివ్యాంగుల పెన్షన్ తొలగించిన కూటమి ప్రభుత్వం, సంబంధిత ప్రభుత్వ వైద్యులు,రాష్ట్ర డిఈఎఫ్ గౌరవాధ్యక్షులు మల్లేలల్ప్రెడ్ రాజు, అధ్యక్షులు బి.సి.నాగరాజు వెల్లడి,

ఎమ్మిగనూరు ,ఆగస్టు, 16( శ్రీ చక్ర ):- ఎమ్మిగనూరు పట్టణంలోని డిఈఎఫ్ కార్యాలయంలో రాష్ట్ర డిఈఎఫ్ అధ్యక్షులు బి.సి.నాగరాజు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర దివ్యాంగుల సాధికారత ఫోరం (డిఈఎఫ్) సమావేశంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న అర్హులైన దివ్యాంగులందరిని ఈ మధ్య కాలంలో జరిగిన మన దివ్యాంగుల మెడికల్ బోర్డు సదరం “రీ వెరిఫికేషన్” క్యాంపుల ద్వారా పెన్షన్లను పొందుటకు అనర్హులుగా పేర్కొని నోటీసులను జారీచేడంతో రాష్ట్ర డిఈఎఫ్ గౌరవాధ్యక్షులు మల్లేలల్ప్రెడ్ రాజుని, అధ్యక్షులు బి.సి. నాగరాజుని కలవడం జరిగింది.తదనంతరం వారు పత్రికా ముఖంగా మాట్లాడుతూ ఈ సదరం “రీ వెరిఫికేషన్” క్యాంపుల ద్వారా చాలా మంది ఫేక్ దివ్యాంగులను గుర్తించి వారి పెన్షన్లను తొలగించడం హర్షించదగ్గ విషయం అయినప్పటికీ ఇదే రీ-వెరిఫికేషన్ ముసుగులో సంబంధిత వైద్యాధికారులు చాలా




మంది అర్హులైన దివ్యాంగులను కూడా అనర్హులుగా ప్రకటించి వారి యొక్క వికలాంగుల పెన్షన్లను పొందుటకు పేర్కొనడం చాలా భాధకరమైన విషయం అని తెలిపారు. ఇది ప్రస్తుతం ప్రజాపాలన ప్రభుత్వమైన ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి మాత్రం వికలాంగుల తత్వం మీద పూర్తిగా కఠినమైన షరతులను విధించడం ద్వారా ఇది పూర్తిగా కూటమి ప్రభుత్వానికి మచ్చ అని తెలియజేశారు.కావున ఇప్పటికైనా సంబంధిత సీఎం చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తక్షణమే అర్హులుగా ఉన్నప్పటికీ గాను, అనర్హులుగా పేర్కొన్న దివ్యాంగులకు తక్షణమే రీ-వెరిఫికేషన్ ఆప్షన్ ఇచ్చి మరోసారి సంబంధిత ప్రభుత్వ వైద్యుల చేత క్షుణ్ణంగా పరిశీలించి నిజమైన వికలాంగులను అర్హులుగా ప్రకటించి అలాంటి వారిని గుర్తించి మళ్లీ తిరిగి పెన్షన్లను పొందుటకు అవకాశం కల్పించాలని వారు కోరారు. లేని పక్షంలో కూటమి ప్రభుత్వం పైన పెద్ద ఎత్తున అన్ని జిల్లాల్లోని దివ్యాంగులందరిని ఏకం చేసి ఛలో అమరావతికి కూడా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుంచే కాక వివిధ గ్రామాల నుంచి కూడా వికలాంగులందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ మఠంలో కృష్ణాష్టమి వేడుకలు




మంత్రాలయం, ఆగస్టు 16,(శ్రీచక్ర) :ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం కృష్ణాష్టమిసందర్భంగాపీఠాధిపతిశ్రీసుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో మఠం కారిడార్ లోని యోగీంద్ర కళామంటపం ముందు భాగంలో సాంస్కృత విద్యాపీఠం విద్యార్థులు ముందుకు వసంతోత్సవం జరుపుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఉట్టిని కొట్టారు.కార్యక్రమంలోపీఠాధిపతిపూర్వాశ్రమం కుమారుడు అప్రమేయాచార్యులు, మఠం అధికారులు, సంస్కృత విద్యాపీఠం విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రాలయంలో భక్తుల రద్దీ

**-భక్తులకు నిజ బృందావన దర్శనం**

**-సాయంత్రం నిర్వహించిన శ్రీ మూల రామ దేవతలకు పూజలు**



మంత్రాలయం,ఆగస్టు 16, (శ్రీచక్ర ) : ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమెన మంత్రాలయం కొలువైన రాఘవేంద్ర స్వామిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో శ్రీ మఠంలో రద్దీ నెలకొంది. శనివారం కృష్ణాష్టమి, ఆదివారం సెలవు దినం కావడంతో స్వామి వారి దర్శనార్థమై దేశ నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో మంత్రాలయం పులకించిపోయింది. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్రస్వామి నిజ మూల బృందావనాన్ని దర్శించుకొనేందుకు బారులు తీరారు. కృష్ణాష్టమి కావడంతో శ్రీ మఠంలో ప్రత్యేక పూజలు, అన్న దాన తీర్థ ప్రసాదాలను నిలుపుదల చేశారు. శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు సాయంత్రం 7 గంటలకు శ్రీ మూల రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. నేడు (ఆదివారం) శ్రీ మఠంలో వేకువజామున ఐదున్నర (5.30) గంటల నుంచి శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్నికి విశేష పూజలు నిర్వహించనున్నారు. అభిషేకాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# జగన్ మైండ్ గేమ్ స్టార్ట్...

గుంటూరు, ఆగస్టు 16, వైసీపీ అధినేత జగన్ మైండ్ గేమ్ మొదలుపెట్టినట్లే కనపడుతుంది. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు నుంచి బీజేపీని దూరం చేయడానికి అవసరమైన విధంగా ఆయన అడుగులు పడుతున్నట్లే ఉంది. సాధారణంగా పోలింగ్ లో తేడాలుంటే ఎన్నికల కమిషన్, బీజేపీపై జగన్ విమర్శలు చేయాల్సి ఉంది. అయితేవాటిని పక్కనపెడుతూ ఓటు చోరీ పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీపై ఆయన మండిపడుతుండటం ఇప్పుడు రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఎందుకంటేరాహుల్ గాంధీ బీహార్, మహారాష్ట్ర ఓటర్ల జాబితాలో జరిగిన అవకతవకలను ప్రస్తావించారు కానీ, ఆంధ్రప్రదేశ్ లో 12.5 శాతం పోలింగ్ ఓట్లతో తేడా వచ్చినప్పటికీ దాని ప్రస్తావన లేకపోవడాన్ని జగన్ ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో హాట్ లైన్ లో టచ్ లో ఉన్నారని వైఎస్ జగన్ ఆరోపించారు. ఇందుకు పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకరించాని కూడా అన్నారు. దీన్ని బట్టి చూస్తే చంద్రబాబు రాహుల్ తో టచ్ లో ఉన్నారంటూ జగన్ చేసిన ప్రయత్నం రాజకీయంగా మైండ్ గేమ్ అని చెప్పాల్సి ఉంటుంది. ఎందుకంటే బీజేపీ, కాంగ్రెస్ లు రానున్న ఎన్నికల్లో తలపడుతున్న సందర్భంలో మరొకసారి చంద్రబాబుతో బీజేపీ చేతులు కలపకుండా చేయకుండా ఉండేదుకు ఈ రకమైన ఆరోపణలు చేస్తున్నట్లు టీడీపీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. అలాగే పార్టీ వ్యవహారాల లేదని, ఏపీలో అధికారంలో ఉన్న పార్టీని వదిలేసి ప్రతిపక్షంలో ఉన్న తమపై విమర్శలు చేయడమంటే లోపాయి కారీ ఒప్పందం ఏమిటో అర్థమవుతుందని వైఎస్ జగన్ వ్యాఖ్యానించడం రాజకీయ ఎత్తుగడల్లో ఒక భాగమేనంటున్నారు. బీజేపీతో చంద్రబాబును దూరం చేస్తే తప్ప తనకు తిరిగి టీడీపీ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి. గతంలో తెలంగాణలో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకుని రాహుల్ గాంధీతో ప్రచారంలో పాల్గొన్న ఫొటోలను కూడా వైసీపీ సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారంటే ఆ దిశగా ప్రయత్నాలు జగన్ పార్టీ మొదలు పెట్టినట్లే అనుకోవాల్సి ఉంటుంది

# శ్రీకృష్ణ తత్వాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి

## మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్

కర్నూలు, ఆగస్టు 16 (శ్రీచక్ర): పరమాత్మ శ్రీకృష్ణుని లీలల్లో ఎంతో పరమార్థం దాగుందని దానిని అర్థం చేసుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. శనివారం స్థానిక వెంకటరమణ కాలనీలో ఉన్న వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపం నందు శ్రీకృష్ణాష్టమి సందర్భంగా ఈరోజు భారతీయ మాతృమండలి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ, శ్రీకృష్ణుడు చిన్నతనం నుంచి ఎన్నో లీలలను ప్రదర్శించాడని, వాటి అన్నిటి వెనక ఏదో ఒక పరమార్థం దాగి ఉందని అన్నారు. వెన్నను దొంగలించడం అంటే చిన్నతనం నుంచే ప్రోటీన్ ఫుడ్ ను ఆస్వాదించడం అని తెలిపారు. అలాగే రాక్షసుల సంహారాన్ని గుర్తు చేసుకుంటే ధైర్యానికి, సాహసానికి నిదర్శనంగా తీసుకోవాలన్నారు. ఇలాంటి ఎన్నో సంఘటనలను ప్రతి ఒక్కరు అర్థం చేసుకొని శ్రీకృష్ణ తత్వాన్ని అలవర్చుకుంటే ఆరోగ్యకరమైన మంచి జీవితాన్ని జీవించవచ్చు అన్నారు. ప్రతి ఏడాది భారతీయ మాతృమండలి వారు కృష్ణాష్టమి వేడుకలను ఎంతో వైభవంగా





నిర్వహిస్తున్నారని, అందుకు తగ్గట్టుగా ప్రజలు కూడా ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ వేడుకల సందర్భంగా నిర్వహించిన శాస్త్రీయ నృత్య కళాకారులను ఆయన అభినందించారు. రాష్ట్రంలో కళలకు ఎక్కడా లేనటువంటి ప్రోత్సహం కర్నూల్ లోనే ఉందని టీజీ వెంకటేష్ అన్నారు. శాస్త్రీయ నృత్య గురువులు పిల్లలకు నేర్పించేందుకు ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. కర్నూల్ నగరంలో అన్ని రకాల హంగులతో టీజీవి కళాక్షేత్రాన్ని తీర్చిదిద్దామని ఎవరైనా కళాకారులు తమ కళను ప్రదర్శించాలనుకున్న వారికి ఉచితంగా ఏసి హాల్ ను ఇస్తామన్నారు. చిన్నతనం నుంచి క్లాసికల్ డాన్స్ అలవర్చుకుంటున్న చిన్నారులు కొద్ది రోజులు పాటు చేసి మానివేయకుండా, పూర్తికాలం ప్రాక్టీస్ చేస్తే మంచి గుర్తింపు వస్తుందన్నారు. వేడుకలలో నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులందరికీ టీజీ వెంకటేష్ మేమెంటోలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో టీజీ సతీమణి శ్రీమతి రాజ్యలక్ష్మి, చంద్రశేఖర్, మల్లికార్జున్ రెడ్డి, పద్మావతి, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఇస్కాన్ మందిరంలో నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అంజిబాబు





భీమవరం ఆగస్ట్ 16 శ్రీచక్ర ఎ కర్తవ్య దీక్షను జీవనసూత్రంగా తెలిపిన గీతాచార్యుడు శ్రీకృష్ణుడని, ప్రేమ, స్నేహం ధర్మాచరణను బోధించారని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. పాలకోడేరు మండలం గరగపర్రులోని ఇస్కాన్ మందిరంలో అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే అంజిబాబు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా హరినామ సంకీర్తన, నృత్య కీర్తన, పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ మానవ జీవితంలో గీత బోధనలు ప్రభావశీలమైనవని, మానవుడి ప్రతి దశలోనూ కృష్ణ భగవానుడు కొలువై ఉంటాడని, ఆ శ్రీకృష్ణ భగవానుడి కృపా కటాక్షాలు ప్రజలందరికీ అందాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం సభ్యులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అంజిబాబును కలిసిన చైనా బైయ్యర్స్

### ఆక్వా రంగానికి పూర్వవైభవం తీసుకుని వస్తాం .. ఎమ్మెల్యే అంజిబాబు



భీమవరం ఆగస్టు 16 శ్రీ చక్ర చైనాకు చెందిన ఆక్వా బయ్యర్స్ జహాకీన్గ్, డీఅన్యాంగ్, ఆక్విబ్ లు రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ను వారి క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆంధ్రలోని ఆతిథ్యం, మర్యాదలు వంటకాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయని వారు అన్నారు. ఆక్వా రంగం సంక్షోభంలో ఉన్న తరుణంలో భీమవరం చుట్టుపక్కల రైతులకు చర్చిస్తున్నామని వారు తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆక్వా రంగం తీవ్ర ఇబ్బందుల్లో ఉందని, ఆక్వా రంగంపై టారిఫ్ ల ప్రభావం తాత్కాలికమేనని, సంక్షోభంలో కూరుకుపోయిన ఆక్వా రంగానికి పూర్వవైభవం తీసుకొస్తామని అన్నారు. ఆక్వా రంగాన్ని ఆదుకుంటామని అన్నారు. సూర్య మిత్ర ఎగ్జామ్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ యిర్రింకి సూర్యారావు, ఆక్వా సభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల కోసం వాజ్పయి ఎనలేని కృషి

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది.



కాజులూరు, ఆగస్టు 16( శ్రీచక్ర) భారతరత్న,దేశ మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్పేయి బడుగు బలహీన వర్గాల కోసం ఎనలేని కృషి చేసారని, భారతీయ జనతా పార్టీ అంత్యోదయ సిద్ధాంతాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లిన నాటి బిజెపి నేత వాజ్పేయి అని అన్నారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రమైన కాజులూరులో అటల్ బిహారీ వాజ్పేయి వర్ధంతి సందర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు పుణ్యమంతుల శివాజీ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు బిజెపి సీనియర్ నేత బండారు సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, జిల్లా పార్టీ సూచన మేరకు ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబాబు మాట్లాడుతూ, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి అనేక కొత్త పద్ధతులను తీసుకువచ్చి పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎనలేని కృషి చేసి దేశ ప్రజల గుండెల్లో గొప్ప నాయకునిగా కీర్తి గడించారన్నారు. మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ మాట్లాడుతూ ఆయన హయాంలో భారత కీర్తి పదాకాన్ని ఎగరవేసిన గొప్ప దార్శనికులు వాజ్పేయి అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా నాయకురాలు తలాటం అమ్మాజీ, మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి శ్రీనివాస్,, మండల ప్రధాన కార్యదర్శులు వాసంశెట్టి రామకృష్ణ, నిమ్మన రాజేష్, మండల ఓబీసీ మోర్చ అధ్యక్షులు జక్కా శ్రీనివాసరావు, ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు గుండారం శ్రీను మండల యువ నాయకులు పుణ్యమంతుల నరేంద్ర,, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## క్రిడాకారులసంపూర్ణ ఆరోగ్యానికి హీల్ వర్స్ యాప్‌ను అభివృద్ధి చేసిన ఎస్ ఆర్ కె ఆర్ విద్యార్థులు!




భీమవరం ఆగస్టు 16: శ్రీ చక్ర క్రీడాకారుల సంపూర్ణ ఆరోగ్యానికి ఉపయోగపడే హెల్త్ టిప్స్, యోగ, వంటి అంశాలపై సూచనలు అందించే " హీల్ వర్స్" అనే యాప్ ను భీమవరం ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం విద్యార్థినీ విద్యార్థులు చంద్రాణి మహేశ్వరి, చింతల శ్రీకర్, గంధం భాస్కర్, బత్తుల భార్గవి తేజస్వి, బొంగు అశోక్, సాలాపు కళ్యాణ్ ' హీల్ వర్స్' యాప్ రూపొందించి ప్రథమ బహుమతిగా 15 వేల రూపాయల నగదు బహుమతి పొందారు. కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, సి ఎస్ డి, సి ఎస్ ఐ టి డిపార్ట్మెంట్ల సంయుక్తంగా ఈ నెల 14, 15 తేదీలలో టెక్నాలజీ సెంటర్లో ' వేదిక్ విజన్ 2కే25' పేరిట నిర్వహించిన హ్యాక్ థాన్ పోటీలలో విజేతలకు శనివారం ఉదయం కళాశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో బహుమతులు అందజేశారు. ఉభయగోదావరి జిల్లాలలోని 8 ఇంజనీరింగ్ కళాశాల నుండి 53 బృందాలుగా 265 మంది ఈ పోటీలలో పాల్గొన్నారు. ఇందులో ప్రథమ స్థానం భీమవరం ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విద్యార్థులు సాధించగా, ద్వితీయ స్థానంలో క్రీడాకారులు న్యూట్రిషన్ కు కూడా ప్రాధాన్య ఇస్తే సంపూర్ణ ఆరోగ్యంతో క్రీడల్లో రాణించగలరని యాప్ రూపొందించిన కళాశాల సి ఎస్ ఐ టి, ఐటీ విభాగం విద్యార్థులకు ద్వితీయ బహుమతిగా రు. 10,000 రూపాయలు నగదు బహుమతి అందించారు. మూడవ స్థానంలో ఆదిత్య యూనివర్సిటీ విద్యార్థులు రూపొందించిన యాప్ కు 6,000 రూపాయల నగదు బహుమతి అందించారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ వేదిక్ విజన్ 2కే25 కోఆర్డినేటర్ డాక్టర్ పి సత్యనారాయణ రాజు అధ్యక్షతన జరిగిన ముగింపు కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడితే ఫలితాలు సాధించవచ్చునని హ్యాక్ థాన్ వంటి పోటీలు అందుకు దోహదపడతాయని ఆయన విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ఒక లక్ష్యం సాధించాలని పట్టుదలతో అధ్యయనం చేస్తే ఆశించిన ఫలితాలు పొందగలరని ఆయన వెల్లడించారు. కళాశాల ఉపాధ్యక్షులు ఎస్వీ రంగరాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ క్రీడాకారులు దేహదారుఢ్యాన్ని పెంపొందించుకుంటేనే క్రీడల్లో రాణించగలరని అందువల్లే క్రీడాకారులకు ఉపయోగపడే విధంగా గత రెండు సంవత్సరాలుగా తమ కళాశాలలో ఇటువంటి పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ డాక్టర్ పి సత్యనారాయణ రాజు మాట్లాడుతూ కళాశాల వివిధ విభాగాల ప్రొఫెసర్స్ ఎవల్యూషన్ లో సహకరించి విజేతల్ని ఎంపిక చేయటంలో చేసిన కృషికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో టెక్నాలజీ సెంటర్ హెడ్ డాక్టర్ ఎన్ గోపాల్ కృష్ణమూర్తి ,సి ఎస్ డి విభాగం హెడ్ డాక్టర్ ముదునూరి సురేష్ బాబు, ఐటి విభాగం హెడ్ డాక్టర్ పి రవి కిరణ్ వర్మ, ఇతర విభాగాల ప్రొఫెసర్స్, ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ టీం, ఈవెంట్ ఆర్గనైజేషన్ బృందాలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నాయి.

## జడ్పీలో నియోజకవర్గ సమస్యలపై గళమెత్తిన ఎమ్మెల్యే ఆదిమూలం



సత్యవేడు,ఆగస్టు16(శ్రీచక్ర):సత్యవేడు నియోజకవర్గం లో పలు అభివృద్ధి పనులు జాప్యంపై ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గళమెత్తారు.శనివారం ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిషత్ సాదారణ సర్వ సభ్య సమావేశం జరిగింది.ఈ సమావేశంలో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ ప్రధానంగా పంచాయితీ రాజ్ శాఖ నిర్మిస్తున్న సత్యవేడు గెస్ట్ హౌస్ పెండింగ్ పనులు పూర్తి చేయాలని సభ దృష్టికి తెచ్చారు.నారాయణవనం మండలంలోని తిరువట్యం, తుంబూరు, పాలమంగళం,కేవిబి పురం సీకే పూడి,నాగలాపురం మండలంలోని ద్వారకా నగర్ వద్ద వంతెనలు వర్షం పడ్డ ప్రతిసారి కొట్టుకుపోతుందని,ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని శాశ్వత సమస్య పరిష్కారం కోరి పలుమార్లు విన్నవించిన జాప్యం చేయడంపై ఎమ్మెల్యే అసహన వ్యక్తం చేశారు.దాసుకుప్పం రోడ్డు నిర్మాణానికి గతంలో ఇచ్చిన అలైన్మెంట్లో మార్పు చేసి పంపడంపై అధికారులు తీవ్ర జాతీయం చేస్తున్నారని,దానివల్ల పనులు అనుకున్న సమయంలో చేపట్ట లేకపోతున్నామని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే నాగలాపురం మండలం టీ పీ కోట రోడ్డు నిర్మాణం పై ఇప్పటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి వినతిపత్రం సమర్పించానని ఎమ్మెల్యే గుర్తు చేశారు.అధికారులు అంకితభావంతో పనిచేసే నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కోరారు.ఈ మేరకు సత్యవేడు నియోజకవర్గం లోని పెండింగ్లో ఉన్న వంతెనలు,రోడ్ల జాబితాను ఎమ్మెల్యే సభకు సమర్పించారు. ప్రోటోకాల్ ఉల్లంఘిస్తే అధికారులపై చర్యలు తప్పవుప్రజల చేత ఎన్నుకోబడిన ఎమ్మెల్యే అయిన తనను కాదని, ఇతర వ్యక్తుల ద్వారా తన నియోజకవర్గం లో ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహిస్తే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు.ప్రోటోకాల్ ఉల్లంఘనకు పాల్పడితే సంబంధిత అధికారులపై ప్రివిలైజేషన్ కమిటీకి, గౌరవ స్పీకర్ కు ఫిర్యాదు చేసి తప్పక చర్యలు తీసుకుంటారని ఎమ్మెల్యే ఆదిమూలం స్పష్టం చేశారు.అలాగే నారాయణవనం జడ్పీటీసీ కోనేటి సుమన్ కుమార్ తన మండలంలోని రోడ్ల, వంతెనలు సమస్యలు పరిష్కరించాలని సభలో కోరుతూ జడ్పీ చైర్మన్ కు, సీఈవో కు వినతిపత్రం సమర్పించారు.

## మోడరన్ విద్యాసంస్థలలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు




రామచంద్రపురం, ఆగస్టు 16( శ్రీచక్ర) రామచంద్రపురం పట్టణంలో శ్రీమతి గోలిమంగాదేవి మోడరన్ హైనక్కల్ నందు అకడమిక్ డైరెక్టర్ ఆర్. ఉమాదేవి ఆధ్వర్యంలో శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ వస్త్ర ధారణలో తళుక్కున మెరిసారు. బాలకృష్ణుడు, గోపికల వేషధారణలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు హైలైట్ గా నిలిచాయి.ఈ సందర్భంగా మోడరన్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. విరావు మాట్లాడుతూ శ్రీకృష్ణతత్వం మానవునికి ఆదర్శప్రాయమని, శ్రీకృష్ణుని బోధనలు పాటిస్తే మానవుని జీవితం పరిపూర్ణ మౌవుతుందని పేర్కొన్నారు. మోడరన్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారతీయ సంస్కృతిని ప్రతిబింబంపజేసే పండుగలను నిర్వహించడంలో మోడరన్ విద్యాసంస్థలు నిత్యం ప్రథమ వరుసలో ఉంటాయన్నారు. అకడమిక్ డైరెక్టర్ ఆర్. ఉమాదేవి మాట్లాడుతూ మన సనాతన సాంప్రదాయాల పట్ల విద్యార్థులకు మక్కువ కలుగజేయవల సిన బాధ్యత ప్రస్తుత తరం విద్యావేత్తలపై ఉందని అభిప్రాయపడ్డారు. శ్రీకృష్ణతత్వంపై అకాడమిక్ డైరెక్టర్ ఆర్. ఉమాదేవి రూపొందించిన అష్టప్రశ్నావళినిఇంటర్మీడియట్ అకాడమిక్ అడ్వైజర్ సి.హెచ్.శ్రీనివాస్ ప్రశ్నల రూపంలో అడిగి విద్యార్థుల నుండి సమాధానాలు రాబట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేసారు.ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల ట్రెజరర్ శ్రీమతి గోలి మంగాదేవి, అకాడమిక్ డైరెక్టర్ కె. సాయిరాం చౌదరి, ఇంటర్ ప్రిన్సిపాల్ సిహెచ్ రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ పి.ఎస్.ప్రకాష్, హైస్కూల్ కో -ఆర్డినేటర్ వై రాజు,మోడరన్ స్టాఫ్ విద్యార్థులు పాల్గొన్నారు

## బాలల హక్కులపై అవగాహన కల్పించిన న్యాయవాది శ్రీ పావని.




ఏలూరు ఆగస్టు 16.శ్రీ చక్రఏలూరులోని ప్రభుత్వ బాలుర సంక్షేమ వసతి గృహన్ని శనివారం న్యాయవాది శ్రీ పావని సందర్శించి వసతి గృహం లోని బాలలకు బాలల హక్కులు మరియు చటాట్ల పైన అవగాహన కలిగించారు. గర్భస్థ శిశువు నుండే పౌష్టికాహారాన్ని అందించి ఆరోగ్యవంతమైన బిడ్డగా జన్మించే హక్కు హక్కుని చట్టాలు కల్పించాయని, విద్యా హక్కు, జీవించే హక్కు, వాక్ స్వాతంత్ర హక్కు మొదలైన హక్కులను పౌరులకు అందించిందని, ఈ హక్కులను ఉపయోగించుకుని నేటి బాలలు ఉత్తమ పౌరులుగా తనకు తాను తీర్చిదిద్దు కొని సమాజాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. తదనంతరం బాలలకు క్విజ్ పోటీలను నిర్వహించి గెలిచిన బాలలకు బహుమతులను ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ అబ్దుల్ నజీర్ ను కలిసిన కంతేటి



భీమవరం ఆగస్టు 16 శ్రీ చక్ర ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ ను భీమవరం శ్రీపద్మావతి వెంకటేశ్వర స్వామి మందిర చైర్మన్ కంతేటి వెంకటరాజు విజయవాడలో కలిశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రత్యేక ఆహ్వానితులుగా వెళ్లడం జరగడం జరిగిందని, అనంతరం జరిగిన గవర్నర్ తేనేటి విందులో పాల్గోవడం జరిగిందని వెంకటరాజు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీవారి ఆలయంలో జరిగే నిత్య పూజ కార్యక్రమాలు, నిరంతరం చేస్తున్న సేవా కార్యక్రమాలను, ఇటీవలే అందుకున్న ఉత్తమ సేవా పురస్కారాల వివరాలను గవర్నర్ కు వివరించారు. త్వరలో ఆలయంలో జరిగే స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలకు రావాలని వెంకటరాజు గవర్నర్ అబ్దుల్ నజీర్ ను కోరారు.


## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



వరదయ్యపాలెం,ఆగస్టు16(శ్రీచక్ర): శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకలను గోవర్ధనపురగ్రామంనందు త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఉదయం 8 గంటలకు శ్రీకృష్ణుని ప్రతిమకు, ప్రత్యేకపూజలు,ఆరాధన కార్యక్రమం,మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం, సాయంత్రం ఊరు ఎరిగింపు కార్యక్రమం చేపట్టారు.భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా తలారివెట్టు బృందం వారిచే కోలాట కార్యక్రమం ఆకట్టుకుంది. గోవర్ధనపురం గ్రామంలోని పురవీధులలో స్వామివారిని ఊరేగించగా ఇంటింటా హారతులు పట్టారు. చేజర్ల సురేష్ కుమార్,రామన్ శరవణన్, షణ్ముగం రవీంద్ర, దుర్గి సుధీర్ బాబు,ఢిల్లీ ప్రకాష్,గుత్తి సురేష్ బాబు, సుధాకర్,తదితరులు ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీ పల్లికొండేశ్వర స్వామి దేవస్థానం నందువైభవంగా ఆడికృత్తిక ఉత్సవములు

సత్యవేడు,ఆగస్టు 16(శ్రీచక్ర):శ్రీ సర్వమంగళ సమేత శ్రీ పల్లికొండేశ్వర స్వామి దేవస్థానం నందు ×ఆడికృత్తిక సందర్భంగా శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి ఉదయం పంచామృతములతో మహాభిషేకం చేసి ధూపదీప నైవేద్యముల సమర్పించడం జరిగినది.సాయంత్రం ప్రదోష మండపంనందుశ్రీవల్లిదేవసేనసమేతసుబ్రహ్మణ్యస్వామి వారి ఉత్సవమూర్తుల కు వివిధ పుష్పాలతో అలంకరణ చేసి ఆలయ ప్రాకారోత్సవ కార్యక్రమం అనంతరం సురుటుపల్లి పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఉభయదారులుగా ఊత్తుకోటకు చెందిన శ్రీ కాళికాంబల్ స్వీట్స్ అండ్ బేకరీ యజమానులు కాణిముత్తు రేవతి, నాగరాజుప్రియఉభయదారులుగావ్యవహరించారు.వీరికిఆలయ మర్యాదల తో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదములు అందించడం జరిగినది



# గౌతు లచ్చన్న మార్గం అందరికీ అనుసరణ నియం :జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి




భీమవరం: ఆగస్టు 16, శ్రీ చక్రస్వాతంత్ర సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సర్దార్ గౌతు లచ్చన్న జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదవడం నాగరాణి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న మార్గం అందరికీ అనుసరణీయం అన్నారు. ఆయన పేద కుటుంబంలో జన్మించి జీవితాంతం అంటరానితనం నిర్మూలనకు బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటుపడిన మహోన్నత వ్యక్తి అన్నారు. సర్దార్ వల్లభాయి పటేల్ తరువాత సర్దార్ అనే పిలవబడే ఏకైక వ్యక్తి గౌతు లచ్చన్న అన్నారు. స్వాతంత్ర సమరయోధుడిగా బడుగు బలహీన వర్గాల రైతు కార్మిక నాయకుడిగా అనేక ఉద్యమాలను సాగించారని అన్నారు. రాజకీయ జీవితంలో మంత్రిగా పనిచేసి అందించిన సేవలు ప్రజల హృదయాలలో స్థిర స్థాయికి నిలిచి ఉంటాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర సమరం, రాజకీయంలో కీలకంగా వ్యవహరించిన గౌతు లచ్చన్న జయంతి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షణీయమని అన్నారు. స్వాతంత్ర సమర యోధుడిగా అనేక ఉద్యమాలను నాయకత్వం వహించిన ఆయన ప్రజల హృదయాల్లో ఆయన స్థానం చెరగనదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి కె.వెంకటేశ్వరరావు, వసతి గృహాల అధికారులు సి.హెచ్ మోహనరావు, కె.శ్రీనివాస్, గీత, జయంతి, రాజేశ్వరి, జి.ప్రసాద్, కె.సాగర్, కె.రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# వైసీపీ వాళ్లు చెప్పారు... టీడీపీ వాళ్లు చేసి చూపించారు

విజయవాడ, ఆగస్టు 16, పులివెందులలో జెడ్పీ ఎన్నికల్లో ఘోర పరాభవానికి కుప్పంలో లింక్ ఉందా..అప్పటి అత్యుత్సాహమే ఇప్పటి ఓటమికి కారణమైందా అన్నవిశ్లేషణలు వస్తున్నాయి. 2021 స్థానిక ఎన్నికల్లో కుప్పంను కొల్లగొట్టి.. వై నాట్ కుప్పం అంటూ చేసిన అతి చర్యలవల్లే ఇప్పుడు జగన్ పార్టీకి ఈ పరిస్థితి వచ్చిందని తెలుగుదేశం అంటోంది. వై నాట్ 175 అంటూ అప్పట్లో జగన్ కుప్పం ను కూడా కలుపుకునే అన్నారు. దానికి ప్రతిగా చంద్రబాబు వైనాట్ పులివెందుల అంటూ సవాల్ చేశారు.అప్పట్లో జగన్ అయినా.. చంద్రబాబు అయినా కూడా ముఖాముఖీగా వాళ్ల నియోజకవర్గాలను కూడా ఓడిస్తామని సవాల్ చేశారు. అది జరగలేదు కానీ.. ఏడాది తర్వాత పులివెందులలో వైసీపీని టీడీపీ చావు దెబ్బ కొట్టింది. వైఎస్ కుటుంబానికి ఓటమంటే తెలియని పులివెందులలో అదీ ఆ మండలంలో వైసీపీని డిపాజిట్ కూడా రాకుండా ఓడించడం వెనుక చాలా సంగతే ఉంది. క్యాడర్ కష్టపడిందా.. అధికారంతో అక్రమాలు చేసిందా.. ప్రత్యర్థులను భయపెట్టిందా.. లేక జగన్‌పైనే వ్యతిరేకత వచ్చిందా.. ఇలా ఎన్నిరకాల వాదనలున్నా.. సరే మొత్తానికి ఆన్ రికార్డ్ టీడీపీ అక్కడ గెలిచింది. దీనికి కారణం కుప్పం..సాధారణంగా ముఖ్యమంత్రి అభ్యర్థులు పోటీ చేస్తున్న నియోజకవర్గాల్లో ప్రత్యర్థి పార్టీలు అంత దృష్టి పెట్టవ్.. వాళ్లు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న నేత నియోజకవర్గంలో రాజకీయ ఫిరాయింపులని ప్రోత్సహించడం లాంటివి కూడా చేయరు.. అదంతా వైఎస్ చంద్రబాబు జమానా వరకూ సాగింది. ఆ తర్వాత పరిస్థితులు మారిపోయాయి. 2017లో కడప జిల్లాలో బీటెక్ రవిని స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీగా టీడీపీ గెలిపించుకోగలిగింది. చంద్రబాబు తన జిల్లాలో రాజకీయం చేస్తే.. జగన్ ఏకంగా ఆయన నియోజకవర్గంలోనే చేశారు. 2021 స్థానిక ఎన్నికల్లో కుప్పం మునిసిపాలిటీతో పాటు.. నియోజకవర్గంలోని అన్ని జెడ్పీటీసీలను.. ఎంపీటీసీలను కూడా వైసీపీ కైవసం చేసుకుంది.పులివెందులో టీడీపీ దౌర్జన్యాలు చేసిందని.. ఓటర్లను బయటకు రానివ్వకుండా రిగ్గింగ్ చేసుకుందని వైసీపీ ఆరోపిస్తోంది. మరి ఆ రోజు.. కుప్పంలో జరిగింది కూడా అదే. కుప్పం మునిసిపల్ ఎన్నికల్లో టీడీపీ కార్యకర్తలపై దాడులు జరిగాయి. జర్నలిస్టులను కూడా కొట్టారు. ఆ నియోజకవర్గం మొత్తం టీడీపీ బయటకు రాకుండానే చేశారు.కుప్పంలో చంద్రబాబు అప్పటికే 7సార్లు ఎమ్మెల్యే. ప్రత్యర్థి పార్టీకి అంతగా పట్టు లేదు. కానీ 2021లో కుప్పం పరిధిలోని 89 పంచాయతీల్లో వైసీపీ 74చోట్ల గెలిచింది. నియోజకవర్గంలోని 4 మండలాలు వైసీపీ పరం అయ్యాయి. ఇక నాలుగు జెడ్పీటీసీ స్థానాల్లో అయితే.. ఏకంగా 17వేలు, 16వేలు, 11 వేల చొప్పున మెజార్టీలు వచ్చాయి. 68 ఎంపీటీసీ స్థానాల్లో 63 వైసీపీవే..! పెద్దిరెడ్డి కుప్పంలోనే క్యాంప్ వేసి మరీ ఎన్నికల్లో ఈ రిజల్ట్ తెప్పించారు. "చంద్రబాబు ఇలాకాలో 90శాతానికి పైగా సీట్లు అప్పట్లో వైసీపీ తన ఖాతాలో వేసుకుంది. మరిప్పుడు ఒక్క చోట ఓడిపోతేనే గగ్గోలు పెడుతున్నారు ఎందుకు" అంటూ టీడీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. కుప్పంలో గెలుపొందిన వైసీపీ అక్కడితో ఆగలేదు.. చాలా అత్యుత్సాహం ప్రదర్శించింది. చంద్రబాబు ఓడిపోయాడని.. కూలిపోయాడని... ప్రచారం ప్రారంభించింది. జెడ్పీ ఓట్ల లెక్కల ప్రకారం చంద్రబాబు కంటే 62వేల ఓట్లు మెజార్టీ వచ్చిందని చెప్పింది. దీనికి కుప్పం మునిసిపాలిటీమెజార్టీ అదనం.. అది కూడా కలుపుకుంటే 75వేల ఓట్లు మెజార్టీ...వైనాట్ 175 స్లోగన్‌కు అదే బీజం కూడా..! అప్పట్లో నియోజకవర్గం మొత్తం కొల్లగొట్టిన వైసీపీ ఇప్పుడు రెండు జెడ్పీటీసీ ఓటములను జీర్ణించుకోలేకపోయింది.వైసీపీ లెక్క ప్రకారం చంద్రబాబుకు అప్పటికే ఉన్న మెజార్టీని దాటుకుని 75వేలు ఓట్లు పెరిగాయంటే.. దాదాపు లక్ష ఓట్లు టర్న్ అయినట్లు. కానీ 2024 రిజల్ట్ మాత్రం వేరు. చంద్రబాబు తనకు అంతకు మందు వచ్చిన దానికంటే.. 18వేలు పెంచుకున్నారు. మరి ఈ లక్ష ఓట్లు ఏమయ్యాయి. ఇక జగన్ తనకు ఉన్న 90వేల మెజార్టీ నుంచి 60వేలకు పడిపోయారు. దీనిని బట్టే పులివెందులలో జగన్ ప్రాభవం తగ్గినట్లు కనిపిస్తోంది. అప్పట్లో కుప్పం ఒక్కదానితోనే ఆగలేదు.. జిల్లా మొత్తంలో 65 జెడ్పీ స్థానాలుంటే.. 65 వైసీపీనే గెలిచింది. ఇందులో ఏకంగా 33 స్థానాలు ఏకగ్రీవాలయ్యాయి. ఇలాంటి పరిస్థితి ఎంజాయ్ చేసిన వైసీపీ ఇప్పుడు రెండు ఓటములను తీసుకోలేకపోతోంది.కుప్పంలో జరిగిన హంగామాను తెలుగుదేశం చాలా సీరియస్‌గా తీసుకుంది. అందుకే పులివెందులను టార్గెట్ చేసింది. జగన్ నేరుగా ఓడించడం సాధ్యం కాదు అని తెలిసి.. అక్కడ దెబ్బకొట్టడానికి తగిన అవకాశం కోసం చూసింది. మరో ఏడాదిలోనే స్థానిక ఎన్నికలున్నాయి. మామూలుగానే టీడీపీ స్థానిక ఎన్నికలను వేగంగా పెట్టదు. ఇలాంటి పరిస్థితుల్లో ఉపఎన్నిక పెట్టడం.. అది కూడా పులివెందులలో పెట్టడం అంటే ఓ రకంగా రిస్క్ తీసుకున్నట్లు అర్థం. లోకేష్ నేరుగా ఇన్వాల్వ్ అయి... పులివెందుల ఎన్నికకు చొరవ చూపినట్లు తెలుస్తోంది. కచ్చితంగా గెలిచి తీరాలన్న టాస్క్ ఇచ్చిన తర్వాత.. గెలిచి తీరతామన్న నమ్మకంతోనే ముందుకెళ్లారు. జగన్‌ను మొన్నటి ఎన్నికల్లో ఎదుర్కొన్న బీటెక్‌రవి భార్య లతా రెడ్డిని రంగంలోకి దింపారు. గురి చూసి వైఎస్ కుటుంబం కుంభస్థలాన్ని కొట్టారు.కుప్పంలో తెలుగుదేశం నాలుగు చోట్ల కలిపి 20వేల ఓట్లు అయినా సాధించింది. కానీ.. పులివెందులలో వైఎస్సార్సీపీకి డిపాజిట్ రాలేదు. 7వేలకు పైగా ఓట్లు పోలైతే... 683 ఓట్లు మాత్రమే వచ్చాయి. తెలుగుదేశం అసలు ఓటర్లను ఇళ్లనుంచి బయటకు రానివ్వకుండా మొత్తం రిగ్గింగ్ చేసుకుందని వైసీపీ ఆరోపణ. చాలా చోట్ల దొంగ ఓట్లు వేసిన ఆధారాలను ఆ పార్టీ అధినేత బయటపెట్టారు. జమ్మలమడుగు, కమలాపురం, ప్రొద్దుటూరు నుంచి ఓట్లు వేశారని చెప్పారు. ఇవే తరహా ఆరోపణలు కుప్పం ఎలక్షన్‌లోన వచ్చాయి. మేం రిగ్గింగ్ చేసుకుంటే.. "ఓటింగ్ 74శాతమే ఎందుకవుతుంది.. 90శాతం చేసుకునే వాళ్లం కదా.." అని టీడీపీ అంటోంది.తెలుగుదేశం దూకుడుగా వెళ్లినట్లు కనిపిస్తున్నా.. కొన్ని చోట్ల వైసీపీ ఓటర్లు కూడా ఓటింగ్‌కు నిరాసక్తత చూపారు. కొన్నేళ్లుగా నియోజకవర్గంలో వైఎస్ అవినాష్‌రెడ్డి హవానే సాగుతోంది. జగన్ సొంత నియోజకవర్గంపై పెద్దగా దృష్టి సారించడం లేదు. వైఎస్ అవినాష్‌పై కోపం ఉన్న వాళ్లు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. ఇలా చేస్తే అయినా జగన్‌కు విషయం అర్థం అవుతుంది అనుకున్న వాళ్లు కూడా ఉన్నారు. ఆ వీడియోలు కూడా బయటకు వచ్చాయి. సరే ఏదైతే ఏంటి.. మొత్తానికి మొట్టమొదటి సారి తెలుగుదేశం పులివెందులలో జెండా ఎగరేస్తే.. 45ఏళ్ల తర్వాత వైఎస్ కుటుంబం ఓటమిని ఎదుర్కొంది.వై నాట్ కుప్పం అంటూ ఆరోజు.. చేసిన దానికి వై నాట్ పులివెందుల అంటూ వీళ్లు బదులిచ్చారు.

# ఘనంగా డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న 116 జయంతి మహోత్సవం



తిరుపతి,ఆగస్టు 16(శ్రీచక్ర): ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, రైతు బాంధవ్యుడు, "సర్దార్" అనే బిరుదుతో ప్రసిద్ధి చెందిన డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడని, ప్రజల సంక్షేమం కోసం జీవితాంతం పనిచేశారు. స్ఫూర్తిదాయక జీవితం, అందరికి ఆదర్శమని, వారి త్యాగాలను మరువకుండా తప్పక స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ అన్నారు.శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని మీటింగ్ హాలు నందు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, రైతు బాంధవ్యుడు,సర్దార్ బిరుదాంకితుడు "విప్లవ నాయకుడు " డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి మహోత్సవం సందర్భంగా లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి బి.సి,సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు,సంఘ నాయకులతో కలసి జిల్లా కలెక్టర్ నివాళులు అర్పించారు.డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, రాజకీయ నాయకుడని, విశాఖపట్నం జిల్లాకు చెందినవారని,భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని,గౌతు లచ్చన్న సామాజిక న్యాయం,వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశారన్నారు."విప్లవ నాయకుడు"(రేవోల్యూషనరీ లీడర్) అనే బిరుదుతో ప్రసిద్ధి చెందారన్నారు. ప్రజల సంక్షేమం కోసం జీవితాంతం పనిచేశారని ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.అనంతరం సంక్షేమ సంఘాల నాయకులు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సామాజిక న్యాయం, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన "విప్లవ నాయకుడిని" గుర్తించి మొదటి సారి రాష్ట్ర వ్యాప్తంగా ఆయన జయంతి ఉత్సవాన్ని నిర్వహిచూకోవడం హర్షించదగ్గ విషయమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ తుమ్మల చంగయ్య, అసిస్టెంట్ బి.సి వెల్ఫేర్ అధికారి జ్యోత్స్న,జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి గురుస్వామి శెట్టి, కలెక్టరేట్ కార్యాలయ ఏవో రమేష్ బాబు,తిరుపతి జిల్లా బీసీ సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ నాగరాజు, సంఘ నాయకులు కిరణ్, వెంకట మణిబాబు,బీసీ సంఘ నాయకులు మనుశేఖర్,మల్లికార్జున,రామారావు, సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంత అన్నారు... ఇంత అన్నారే...

కడప , ఆగస్టు 16, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కడప జిల్లాలో క్యాంప్ కార్యాలయం పెడతానని దాదాపు కొన్ని నెలలు గడుస్తుంది. అయితే ఇప్పటి వరకూ కడప జిల్లాలో క్యాంప్ కార్యాలయం పెట్టింది లేదు. ఆయన వెళ్లింది లేదు. ఈ ఏడాది జనవరిలో ఆయన కడపలో పర్యటించిన సందర్భంగా చేసిన ప్రకటన ప్రకటనకే పరిమితమయినట్లుగా కనపడుతుంది. దాదాపు తొమ్మిది నెలలు గడుస్తున్నా కడపలో క్యాంప్ కార్యాలయం పెట్టలేదు. పవన్ కల్యాణ్ ఆ ఊసే మర్చిపోయినట్లుంది. తాను ప్రజల్లోకి వెళ్లి బహిరంగంగా చేసిన ప్రకటనను కూడా పట్టించుకోకపోవడం ఇప్పుడు రాజకీయంగా చర్చనీయాంశమయింది. కడప ప్రాంతంలో పర్యటించినప్పుడు ఉండే జోష్ తర్వాత పవన్ కల్యాణ్ లో ఎందుకు కనిపించడం లేదన్న ప్రశ్నకు మాత్రం జవాబు లేదు.మాటకు కట్టుబడి ఉండేలా... అన్నమయ్య జిల్లాలోని గాలివీడు తహాశీల్దారును పరామర్శించడానికి కడప వెళ్లిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఊరమాస్ వార్నింగ్ ఇచ్చారు. అయితే తర్వాత మాత్రం ఆ మాస్ వార్నింగ్‌ను కడప సరిహద్దుల్లోనే వదిలేసినట్లుందని సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పవన్ కల్యాణ్ ఏదైనా కట్టుబడి ఉండరని, అక్కడ పరిస్థితులను బట్టి తన మనసులో తోచిన విషయాన్ని ఆవేశంగా బయటకు చెబుతారని, అంతే తప్ప ఆచరణ సాధ్యం కాని విషయాలను కూడా చెప్పి జనం ముందు నవ్వుల పాలు అవుతున్నారని జనసైనికులే అంటున్నారు.

# టీడీపీది బలమా..బలుపా...

కడప, ఆగస్టు 16, పులివెందుల జడ్పీటీసీని అధికార టీడీపీ కైవశం చేసుకుంది. ఇది జగన్‌కు ఎదురు దెబ్బ అని వైసీపీ మరింత నీరసించిపోతుందని టీడీపీ శ్రేణులు సంబరపడుతున్నాయి. పులివెందుల గడ్డా ఇకపై జగన్ అడ్డా కాదని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే సీన్ రిపీట్ అవుతుందని జోస్యం చెబుతున్నాయి. ఇదంతా దొంగ ఓట్లతో సాధించిన విజయమని కచ్చితంగా నిజమైన ఓట్లతో తాము గెలిచి చూపిస్తామని వైసీపీ శపథం చేస్తోంది. ఇంతకీ ఈ విజయాన్ని ఎలా చూడాలి. ఇది టీడీపీ బలానికి ప్రతీకనా లేకా కేవలం వాపేనా అనేది పరిశీలిద్దాం. పులివెందుల అంటేనే వైఎస్ కుటుంబానికి అడ్డా. పార్లమెంట్ ఎన్నికల నుంచి సర్పంచ్ ఎన్నికల వరకు ఆ ఫ్యామిలీయే శాసిస్తుంది. వారు ఎవర్ని నిలబెడితే వాళ్లకే జనం ఓట్లేస్తారు. ఇది అక్కడ ప్రజల ప్రేమాభిమానాలకు నిదర్శనమని వైసీపీ నేతలు చెబుతుంటారు. కానీ అక్కడ ప్రజలకు స్వేచ్ఛ లేకుండా భయపెట్టి ఇలాంటి ప్రొజెక్షన్ ఇస్తుంటారని ప్రత్యర్థుల ఆరోపణ. ఏమైనా సరే ఇప్పటి వరకు వైఎస్ కుటుంబాన్ని దాటి వేరే వ్యక్తులు ఆ ప్రాంతంలో గెలించింది లేదు. అలానే జడ్పీటీసీ కూడా ఆ కుటుంబ ఆధిపత్యం సాగుతూ వచ్చింది. కానీ తొలిసారి ఈ ఉపఎన్నికల్లో టీడీపీ జెండా ఎగరింది. దాదాపు 30 ఏళ్ల తర్వాత పులివెందుల జడ్పీటీసీలో సైకిల్ బెల్ మోగింది. దశాబ్ధాలుగా కొనసాగుతున్న వైఎస్ కుటుంబ ఆధిపత్యానికి ఇది ఎదురుదెబ్బే అనొచ్చు. పులివెందుల జడ్పీటీసీగా ఉన్న తుమ్మల మహేశ్వర్‌రెడ్డి 2023లో ఓ ప్రమాదంలో మృతి చెందారు. అందుకే ఈ స్థానం కోసం ఉప ఎన్నిక జరిగింది. అధికారంలో ఉన్న టీడీపీ, అధికారం కోల్పోయిన వైసీపీ రెండు పార్టీలు కూడా ఈ పులివెందల జడ్పీటీసీ ఉపఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. హోరాహోరీగా ప్రచారం చేశాయి. ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకున్నారు. పులివెందుల గడ్డ వైసీపీ అడ్డా అంటూ ఆపార్టీ రాష్ట్ర స్థాయి నేతలంతా వచ్చి ప్రచారం చేశారు. పులివెందుల అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి వ్యూహాన్ని ఈ ఎన్నికల నుంచే అమలు చేయాలని భావించి టీడీపీ అందుకు తగ్గట్టుగా ప్లాన్ చేసింది. ఈ ఎన్నికల పూర్తి బాధ్యతను ఇద్దరు మంత్రులు, ఇతర సీనియర్ నేతలపై పెట్టింది. నిత్యం వారు పులివెందుల ప్రజల్లోనే ఉంటూ గెలుపు ప్రణాళికలను అమలు చేసారు. జగన్‌కు వ్యతిరేకంగా ఉన్న వర్గాలను చేరదీశారు. వైఎస్ కుటుంబంలోనే జగన్ అంటే పడని వారిని తమవైపు తిప్పుకున్నారు. ఇలా ఆరు నెలలుగా అక్కడ ఆపరేషన్ పులివెందుల చేపట్టారు. అందుకు తగ్గ ఫలితాన్ని రాబట్టారు. అధికారులను, పోలీసులను విచ్చలవిడిగా పార్టీ కార్యకర్తల మాదిరిగా వాడుకున్న టీడీపీ పులివెందులలో అరాచకంగా ఎన్నికలు నిర్వహించిందని వైసీపీ ఆరోపించింది. నిజమైన ఓటర్లు ఓట్లు వేసుకోలేని విధంగా బూత్ క్యాప్చర్ చేసిందని మండిపడింది. అందుకు తగ్గట్టుగానే కొందరు వ్యక్తులు మీడియాతో మాట్లాడించారు. అటు టీడీపీ కూడా వాళ్లకు కౌంటర్ ఇచ్చింది. దశాబ్ధాలుగా ప్రజలను, నాయకులను బెదిరించి ఏకగ్రీవాలు చేసుకుంటూ వచ్చిన వైసీపీ ఇప్పుడు ఎన్నికలు జరుగుతుంటే తట్టుకోలేకపోతోందని మండిపడింది. వైసీపీ అరాచకాలను పోలీసులు అడ్డుకోవడంతో ప్రజలంతా ప్రశాంతంగా వచ్చి ఓటు వేశారని అన్నారు. ఇంకా చాలా మంది రావాల్సి ఉండేదని కానీ వైసీపీ నేతల బెదిరింపులకు భయపడిపోయారని అంటోంది. పులివెందులలో టీడీపీ అరాచకాలు చేస్తోందని ఆరోపిస్తున్న వైసీపీ నేతలకు గతాన్ని గుర్తు చేస్తున్నారు రాజకీయ విశ్లేషకులు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ప్రాంతంలో కూడా ప్రత్యర్థులు కనీసం నామినేషన్ వేసే అవకాశం లేకుండా చేశారని చెబుతున్నారు. నాడు వైసీపీ నేతలు చేసింది తక్కువ కాదని చెబుతున్నారు. నాడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రచారానికి వెళ్లినా కూడా రానివ్వకుండా చేసిన విషయాన్ని మర్చిపోతే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. పులివెందులలో విజయం సాధించిన టీడీపీ వచ్చే ఎన్నికలలో అసెంబ్లీలో గెలుస్తామని చెప్పడం అతి విశ్వాసం అవుతుంది. ఎందుకంటే గత స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా వైసీపీ ఇలాంటి ప్రయత్నం చేసి బోల్తా పడింది. కుప్పంలో అన్ని లోకల్ బాడీ ఎన్నికల్లో విజయం సాధించింద. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో చంద్రబాబు ఓడిపోతారని ప్రచారం చేసింది. అప్పుడు మంత్రిగా ఉన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అక్కడే మకాం వేసి చంద్రబాబును దెబ్బతీసేందుకు ప్రయత్నించారు. కానీ అసెంబ్లీ ఎన్నికలు వచ్చేసరికి సీన్ తిరిగబడింది. కుప్పంలో కాదు రాష్ట్రవ్యాప్తంగా వైసీపీని ప్రజలు తిరస్కరించారు. కేవలం 11 సీట్లే కట్టబెట్టారు. ఆ విషయాన్ని టీడీపీ నేతలు గుర్తు పెట్టుకొని మసులుకోవాలని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల జయాపజయాలు కేవలం స్థానికంగా ఉండే రాజకీయ సమీకరణాలను ఆధారంగా చేసుకొని ఉంటాయి. అంతే కాకుండా అధికారంలో ఉన్న పార్టీకి కొద్దోగొప్ప అనుకూలంగా ఉంటాయి. అంత మాత్రాన నాలుగేళ్ల తర్వాత జరగబోయే ఎన్నికల్లో విజయం సాధిస్తామని చెప్పుకోవడం అతి విశ్వాసం అవుతుంది. ఈ దెబ్బకు వైసీపీ ఢీలా పడుతుందని ఆ పార్టీ పని అయిపోయిందనే ఆలోచన సరికాదని అంటున్నారు. గత లోకల్ బాడీ ఎన్నికల్లో కూడా టీడీపీ పని అయిపోయిందని వైసీపీ నేతలు స్టేట్మెంట్‌లు పాస్ చేశారు. ఇప్పుడు వారంతా ఏ పరిస్థితుల్లో ఉన్నారో అందరికీ తెలిసిందే. ఈ విజయం మెట్టుగా ఉపయోగపడుతుంది. అలానే చూడాలని అంటున్నారు





# పొట్టి క్రికెట్‌లో నయా సంచలనం.. ఎవరీ 'రాకెట్ రాహుజా'..?



దేశవాళీ క్రికెట్‌లో మెరుపులు మెరిపించి ఆపై ఐపీఎల్‌తో టీమిండియా తలుపు తట్టిన కుర్రాళ్లు చాలామందే. ఇషాన్ కిషన్, యశస్వీ జైస్వాల్, అభిషేక్ శర్మ, రింకూ సింగ్.. తదితరులు తమ విధ్వంసక ఆటతో జాతీయ జట్టుకు ఎంపికయ్యారు. తాజాగా ఈ జాబితాలో యువకెరటం తుషార్ రాహుజా చేరడం ఖాయమనిపిస్తోంది. టీ20 ఫార్మట్‌లో జరిగిన తమిళనాడు ప్రీమియర్ లీగ్ లో ఈ చిచ్చరపిడుగు పరుగుల వరద పారించాడు. బౌలర్ ఎవరైనా అతడు బౌండరీల మోత మోగించిన తీరుకు మాజీలు సైతం ఫిదా అయ్యారనుకో.ఐపీఎల్‌లో వరల్డ్ క్లాస్ బ్యాటర్లను వణికించిన వరుణ్ చక్రవర్తి, అశ్విన్ వంటి మేటి స్పిన్నర్లకు చుక్కలు చూపించాడీ హిట్టర్. టీఎన్‌పీఎల్‌లో వీరకొట్టుడుతో విరుచుకుపడిన డాషింగ్ బ్యాటర్ తమ జట్టు తిరుప్పూర్ తమిజాన్స్ తొలిసారి విజేతగా నిలవడంలో కీలకమయ్యాడు. అందుకే.. కామెంటేటర్లు, అభిమానులు ముద్దుగా రాకెట్ రాహుజా అనే పేరుతో పిలుచుకుంటున్నారు. ప్రస్తుతం బుచ్చిబాబు టోర్నమెంట్‌లో తన తడాఖా చూపించేందుకు సిద్ధమవుతున్నాడీ యంగ్‌స్టర్.'ఐపీఎల్‌లో ఆడాలనేది నా డ్రీమ్. అందుకోసం గట్టిగానే ప్రయత్నిస్తున్నా. పద్దెనిమిదో సీజన్లో ప్రియాన్ష్ ఆర్య తరహాలో విధ్వంసక బ్యాటింగ్ చేయగలను. కానీ, దురదృష్టవశాత్తూ అవకాశం దక్కలేదు. దాంతో, వేలం తర్వాత నా ఆటను మెరుపుపరుచుకోవడంపై దృష్టి సారించాను. ప్రస్తుతానికి బుచ్చిబాబు టోర్నమెంట్, సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీలో రాణించడమే లక్ష్యంగా పెట్టుకున్నా' అని చెబుతున్నాడీ తుషార్. తమిళనాడు ప్రీమియర్ లీగ్‌లో మిడిలార్డర్ బ్యాటర్‌గా అదరగొడుతున్న ఈ యువకెరటం నిలకడగా రాణిస్తున్నాడు. ఈ లీగ్‌లో మెరుపు బ్యాటింగ్‌తో ఐపీఎల్ వేలానికి సిద్ధమేనని చాటుతున్నాడు తుషార్.'నేను భారత మాజీ సారథి ధోనీకి వీరాభిమానిని. చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఫినిషర్‌గా అతడి ఆట అద్భుతం. మాథ్యూ హేడేన్ సీఎస్కేకు ఆడిన రోజుల్లో నెట్స్‌కు వెళ్లి చూసేవాడ్ని. ఫాస్ట్ బౌలర్లపై అతడు ఆధిపత్యం చెలాయించడం చూసి నేను అలానే చెలరేగాలని అనుకునేవాడిని. మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ గేమ్ కూడా చాలా నచ్చుతుంది' అంటున్న తుషార్ ఏదో ఒకరోజు ఐపీఎల్ ప్రదర్శనతో టీమిండియా జెర్సీ వేసుకోవాలని ఆరాటపడుతున్నాడు.నిండా పాతికేళ్లు కూడా లేని తుషార్ అమ్ములపొదిలో ఎన్నో షాట్లు ఉన్నాయి. కవర్ డ్రైవ్, అప్పర్ కట్, స్వీప్ షాట్లతో అలరించే ఈ విధ్వంసక ఈ లెఫ్ట్ హ్యాండర్ క్రీజులో ఉంటే చాలు బౌలర్లు హడలెత్తిపోతారు. మిస్టరీ స్పిన్నర్ వరుణ్, అశ్విన్‌లు సైతం అతడిని కట్టడి చేయలేక చేతులెత్తేశారు. మొత్తంగా 9 మ్యాచుల్లో 185.55 స్ట్రయిక్ రేటుతో 488 పరుగులు సాధించాడీ పవర్ హిట్టర్. జూలై 7న జరిగిన ఫైనల్లో అశ్విన్ సారథ్యంలోని దిండిగుల్ డ్రాగన్స్‌పై 77 రన్స్‌తో విజృంభించిన తుషార్ జట్టు టైటిల్ కలను నిజం చేశాడు. అంతేకాదు ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డును తన్నుకుపోయాడు.

# ఆస్ట్రేలియా తొలి కోచ్.. 'గ్రేటెస్ట్ ఓపెనర్' సింప్సన్ ఇకలేరు

ఆస్ట్రేలియా క్రికెట్‌పై చెరగని ముద్ర వేసిన మాజీ కెప్టెన్ బాబ్ సింప్సన్ కన్నుమూశాడు. టెస్టుల్లో ఆసీస్ ఆధిపత్యంలో కీలక పాత్ర పోషించిన ఈ ఆల్‌రౌండర్.. అనారోగ్యంతో 89 ఏళ్ల వయసులో తుదిశ్వాస విడిచాడు. శనివారం సిడ్నీలోని తన నివాసంలో సింప్సన్ మరణించాడని ఆస్ట్రేలియా క్రికెట్ వెల్లడించింది. ఒక లెజెండరీ ఆటగాడిని కోల్పోయామని ట్వీట్ చేసింది ఆసీస్ బోర్డు.'టెస్టు జట్టు సారథి, కెప్టెన్, కోచ్, జాతీయ సెలెక్టర్.. ఇలా ఎన్నో పాత్రల్ని పోషించిన బాబ్ సింప్సన్ ఆస్ట్రేలియా క్రికెట్‌లో ఒక శిఖరం లాంటివాడు. మా దేశంలో క్రికెట్ అభివృద్ధికి ఆయన ఎంతో సేవ చేశాడు. ఒక దిగ్గజ ఆటగాడిని కోల్పోయాం. ఈ బాధాకరమైన సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, మిత్రులకు సానూభూతి తెలియజేస్తున్నాం' అని క్రికెట్ ఆస్ట్రేలియా పోస్ట్‌లో వెల్లడించింది.విధ్వంసక ఆటగాడిగా పేరొందిన బాబ్ సింప్సన్ పదహారేళ్లకే ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అరంగేట్రం చేశాడు. న్యూ సౌత్ వేల్స్ జట్టు తరుఫున ఆడిన అతడు లెగ్ స్పిన్నర్ కూడా. దేశవాళీలో ఆల్‌రౌండర్‌గా సత్తా చాటిన సింప్సన్ 1957లో జాతీయ జట్టుకు ఎంపికయ్యాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో శుభారంభాలు ఇస్తూ అనతికాలంలోనే విలువైన ఓపెనర్‌గా పేరు గడించాడు. 29 టెస్టుల్లో ఆస్ట్రేలియాకు సారథ్యం వహించిన సింప్సన్ 1968లో రిటైర్మెంట్ ప్రకటించాడు. అయితే.. జట్టుకోసం 1977లో మళ్లీ జెర్సీ వేసుకున్నాడు. అప్పుడు అతడి వయసు 41 ఏళ్లు. మొత్తంగా 62 టెస్టుల్లో 46.81 సగటుతో రాణించాడు. స్లిప్‌లో చురుకైన ఫీల్డర్‌గా ప్రశంసలు అందుకున్న ఈ వెటరన్.. లెగ్ స్పిన్‌తో బ్యాటర్లను బురిడీ కొట్టిస్తూ 71 వికెట్లు తీశాడు.వీడ్కోలు తర్వాత 1986లో కోచ్‌గా పగ్గాలు చేపట్టాడు సింప్సన్. మరుసటి ఏడాదే జాతీయ సెలెక్టర్‌గా జట్టు ఎంపికలో కీలక పాత్ర పోషించాడు. క్రమశిక్షణ, కష్టపడేతత్వం కలిగిన ఆటగాళ్లనే తీసుకునే సంప్రదాయానికి శ్రీకారం చుట్టాడు సింప్సన్. అతడు సెలెక్టర్‌గా ఉన్నప్పుడే డేవిడ్ బూన్, డీన్ జోన్స్ స్టీవ్ వా, మెర్వ్ హ్యూస్ స్టార్లు ఆసీస్ క్రికెట్‌ను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లారు.



# షాహిద్ అఫ్రిది కుక్క మాంసం తినేటోడు.. అందుకే మొరుగుతా ఉంటాడు: ఇర్ఫాన్ పఠాన్

టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ సోషల్ మీడియా వేదికగా చాలా చురుకుగా ఉంటాడు. క్రికెట్ మ్యాచ్‌లను విశ్లేషించడంతో పాటు తనపై వచ్చే ట్రోల్స్‌కు అదిరిపోయే కౌంటర్ ఇస్తుంటాడు. తాజాగా ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఇర్ఫాన్ పఠాన్.. తాను ఆడే రోజుల్లో పాకిస్థాన్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిదితో చోటు చేసుకున్న వాగ్వాదాన్ని గుర్తు చేసుకున్నాడు. అనవసరంగా తనతో గొడవకు దిగిన అఫ్రిది నోరు ఎలా మూయించాననే విషయాన్ని వెల్లడించాడు.'2006 పాకిస్థాన్ పర్యటనలో మేం కరాచీ నుంచి లాహోర్‌కు విమానంలో ప్రయాణిస్తున్నాం. ఆ విమానంలో భారత ఆటగాళ్లతో పాటు పాకిస్థాన్ ప్లేయర్స్ కూడా ఉన్నారు. షాహిద్ అఫ్రిది నా దగ్గరికి వచ్చి నా జుట్టును చిందరవందర చేసి..'హాయ్ కిడ్.. ఎలా ఉన్నావ్?' అని అడిగాడు. అతని ప్రవర్తన నాకు తీవ్ర కోపం తెప్పించింది. నేను వెంటనే నువ్వు ఎప్పటి నుంచి నాకు తండ్రివి అయ్యావు అని అడిగాను. నిజానికి అతనే పిల్లచేష్టలతో నాకు కోపం తెప్పించాడు.అతను నాకు స్నేహితుడు కాదు. అయినా నా జట్టును చిందరవందర చేశాడు. నా మాటలకు సీరియస్ అయిన అఫ్రిది కొన్ని తిట్లు తిట్టాడు. నా సీటు పక్కనే అతని సీటు కూడా ఉంది. మరోవైపు నా పక్కన అబ్దుల్ రజాక్ కూర్చున్నాడు.నేను వెంటనే అతనితో ఇక్కడ ఏ రకమైన మాంసం దొరుకుతుందని అడిగాను. అతను కొన్ని రకాల మాంసాల పేర్లు చెప్పాడు. అప్పుడు నేను కుక్క మాంసం కూడా దొరుకుతుందా? అని అడిగాను. పక్కనే ఉన్న అఫ్రిది ఇది విన్నాడు. మరోవైపు రజాక్ షాక్ అయి.. 'ఏయ్ ఇర్ఫాన్, నువ్వు ఇలా ఎందుకు అడుగుతున్నావ్?' అని అన్నాడు. నేను.. వెంటనే అతను (అఫ్రిది) కుక్క మాంసం తిన్నట్లున్నాడు. చాలా సేపటి నుంచి మొరుగుతూనే ఉన్నాడని చెప్పాను.ఆ మాటలు విన్న అఫ్రిది మళ్లీ నోరెత్తలేదు. అతను ఏది మాట్లాడినా.. మళ్లీ మొరుగుతున్నాడని అనేవాడిని. ఈ వాగ్వాదం తర్వాత అతను మౌనంగా ఉండిపోయాడు. ఈ ఘటన తర్వాత మాటలతో నన్ను గెలవలేననే విషయాన్ని అఫ్రిది అర్థం చేసుకున్నాడు. మళ్లీ ఎప్పుడూ నాతో మాట్లాడటానికి కూడా ప్రయత్నించలేదు.'అని ఇర్ఫాన్ పఠాన్ గుర్తు చేసుకున్నాడు.




# రాజస్థాన్‌కి కోల్‌కతా ఆఫర్.. సంజూను ఇస్తే ఆ ఇద్దరిని ఇచ్చేస్తాం!



గత ఐపిఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ జట్టు కెప్టెన్‌గా వ్యవహరించిన సంజూ శాంసన్ ప్రస్తుతం ఆ జట్టును వీడనున్నాడని కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. రాజస్థాన్ కూడా ట్రేడింగ్ పద్ధతిలో సంజూను ఇచ్చేసి.. వేరేవాళ్లను జట్టులోకి తెచ్చుకోవాలని భావిస్తోందని సమాచారం. ఇప్పటికే చెన్నై సూపర్ కింగ్స్‌తో రాజస్థాన్ సంప్రదింపులు జరిపిందట. సంజూని తీసుకొని.. రవీంద్ర జడేజా కానీ, శివమ్ దూబేని కానీ తమకు ఇవ్వాలని రాజస్థాన్ కోరిదట. కానీ, అందుకు సిఎస్‌కె అంగీకరించలేదని టాక్. ఇప్పుడు సడెన్‌గా కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు ఈ రేసులోకి వచ్చింది.2024 ఐపిఎల్‌లో ట్రోఫీని అందించిన శ్రేయస్ అయ్యర్‌ని వదులుకున్న కెకెఆర్ జట్టు ఈ ఏడాది సారథ్య బాధ్యతలను అజింక్యా రహానేకి అప్పగించింది. కానీ, ఈ సీజన్ జట్టుకు అంతగా కలిసి రాలేదు. దీంతో సంజూని తమ జట్టులోకి తీసుకొని వచ్చే ఐపిఎల్‌లో అతనికి కెప్టెన్సీ ఇవ్వాలనే ఆలోచనలో కోల్‌కతా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే సంజూని రాజస్థాన్ జట్టు రూ.18 కోట్లకు గత సీజన్‌లో అట్టిపెట్టుకుంది. ఈ నేపథ్యంలో కెకెఆర్ ఇద్దరు ప్లేయర్లను ట్రేడింగ్ చేసినా.. రాజస్థాన్‌కు ఇంకా భారీ మొత్తంలో నగదు సమర్పించుకోవాలి.కెకెఆర్ గత సీజన్‌లో రూ.3 కోట్లకు రఘువంశీని, రూ.4 కోట్లకు రమణ్‌దీప్ సింగ్‌ని తీసుకుంది. ఇప్పుడు ఈ ఇద్దరిని రాజస్థాన్‌కు ఇచ్చినా.. మరో రూ.11 కోట్లు డబ్బు ఇవ్వాలి. అలా సంజూని జట్టులోకి తీసుకొని.. అతనికి కెప్టెన్సీ ఇచ్చే ఆలోచనలో కెకెఆర్ ఉన్నట్లు సమాచారం. రహానే ఇంకొన్ని సీజన్లు ఆడే అవకాశం లేదు. దీంతో సంజూనే జట్టు కెప్టెన్‌గా మరియు.. భారత వికెట్ కీపర్ స్థానం ఖాళీగా ఉంది కాబట్టి.. అది కూడా సంజూకి కలిసొచ్చే అవకాశం ఉంది.

# అందుకే గిల్‌కు ఛాన్స్ ఇవ్వాలి.. పంత్ లేకుంటే అతడే: హర్భజన్



సెప్టెంబర్ 9వ తేదీ నంచి ఆసియా కప్-2025 ప్రారంభంకానుంది. ఈసారి ఈ టోర్నమెంట్‌కి భారత్ ఆతిధ్యం ఇవ్వనున్నా.. పాకిస్థాన్‌తో ఒప్పందం ఉండటంతో యుఎఇలో మ్యాచ్‌లు జరుగనున్నాయి. అయితే ఇప్పటికే సెలక్టర్లు జట్టులో ఎవరిని ఎంపిక చేయాలా?? అని కసరత్తు ప్రారంభించారు.. ఈ నేపథ్యంలో టీం ఇండియాకు ఎవరిని ఎంపిక చేయాలా అనే విషయంలో మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ సెలక్టర్లకు సలహా ఇచ్చారు. టెస్ట్ కెప్టెన్ గిల్, శ్రేయస్ అయ్యర్‌లతో పాటు రియాన్ పరాగ్‌కి చోటు కల్పించాలని భజ్జీ పేర్కొన్నారు"టి-20 క్రికెట్ అంటే కేవలం బాదుడు మాత్రమే కాదు.. పరిస్థితులకు అనుగుణంగా బ్యాటింగ్ చేయాలి. అందుకే గిల్‌ని ఎంపిక చేశాను. అతను అవసరమైతే బంతిని మైదానంలో లేకుంటే ప్రశాంతంగా బ్యాటింగ్ చేస్తాడు. ఐపిఎల్ ప్రతీ సిజన్‌లో సీజన్‌లో మంచి బ్యాటింగ్ చేశాడు. 120 స్ట్రైక్‌రేటుతోనే కాకుండా అవసరమైతే 160తో కూడా పరుగులు రాబట్టాడు. అందుకే గిల్‌ను టి-20 జట్టులో చోటు ఇవ్వాలి. ఇక కెఎల్ రాహుల్ మంచి ఆటగాడు.. కానీ, అతన్ని తీసుకోలేదు. వికెట్ కీపర్‌గా రిషబ్ పంత్‌కి ఛాన్స్ ఇస్తా. అతను లేకుంటే రాహుల్ని తీసుకుంటా" అని హర్భజన్ వెల్లడించారు.

# హార్దిక్ పాండ్యా.. సన్‌రైజర్స్‌కు ఆడాల్సింది: ఇర్ఫాన్ పఠాన్

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్, ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా.. సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఐపీఎల్‌లోకి అరంగేట్రం చేయాల్సిందని మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ తెలిపాడు. ఐపీఎల్ 2012కి ముందు హార్దిక్ పాండ్యా గురించి అప్పటి సన్‌రైజర్స్ హైదరాబాద్ మెంటార్ వీవీఎస్ లక్ష్మణ్‌కు చెప్పానని, కానీ అతను పట్టించుకోలేదన్నాడు. లక్ష్మణ్ తన మాట విని హార్దిక్ పాండ్యాకు అవకాశం ఇచ్చి ఉంటే హార్దిక్ పాండ్యా సన్‌రైజర్స్ హైదరాబాద్‌లోనే కొనసాగేవాడని తెలిపాడు.ఐపీఎల్ 2025 సీజన్ కామెంట్రీ ప్యానెల్ నుంచి ఇర్ఫాన్ పఠాన్‌ను బీసీసీఐ తప్పించిన విషయం తెలిసిందే. స్టార్ క్రికెటర్లపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతోనే ఇర్ఫాన్ పఠాన్‌పై వేటు పడినట్లు వార్తలు వచ్చాయి. ముఖ్యంగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను విమర్శించడంతోనే ఇర్ఫాన్ పఠాన్‌పై వేటు పడిందని ప్రచారం జరిగింది. కానీ హార్దిక్ పాండ్యా ఫిర్యాదుతోనే తనను కామెంట్రీ ప్యానెల్ నుంచి తొలిగించారని ఓ పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూలో పఠాన్ స్పష్టం చేశాడు. తనకు హార్దిక్ పాండ్యాకు ఎలాంటి గొడవలు లేవని, కెరీర్ ప్రారంభంలో అతనికి చాలా అండగా నిలిచానని చెప్పాడు.'క్రికెట్ వ్యాఖ్యాతగా విమర్శించడం మా పని. బాగా ఆడితే కొనియాడటం.. ఆడకపోతే విమర్శించడం కామెంటేటర్లుగా మా బాధ్యత. హార్దిక్ పాండ్యాతో నాకు ఎలాంటి గొడవలు లేవు. నా తర్వాత బరోడా నుంచి వచ్చిన ఆటగాళ్లందరికి మేం అండగా నిలిచాం. దీపక్ హుడా, కృనాల్ పాండ్యా, హార్దిక్ పాండ్యాల్లో ఎవరూ కూడా ఇర్ఫాన్ పఠాన్, యూసఫ్ పఠాన్ మాకు సాయం చేయలేదని చెప్పలేదు.2012లో హార్దిక్ పాండ్యా గురించి సన్‌రైజర్స్ మెంటార్‌గా ఉన్న వీవీఎస్ లక్ష్మణ్‌కు చెప్పాను. కానీ ఆయన నా మాట పట్టించుకోలేదు. దాంతో 2012లో హార్దిక్ పాండ్యా అన్‌సోల్డ్‌గా నిలిచాడు. నేను చెప్పిన మాట లక్ష్మణ్ విని ఉంటే హార్దిక్ పాండ్యా సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఆడేవాడు.హార్దిక్ పాండ్యా ముంబై ఇండియన్స్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టినప్పుడు అతనికి నేను అండగా నిలిచాను. ముంబై అభిమానుల నుంచి వచ్చిన విమర్శలను తిప్పికొట్టాను. ఇక ఆటగాళ్లను కామెంటేటర్లు విమర్శించడం పెద్ద తప్పే కాదు. ప్రతీ ఆటగాడు విమర్శలు ఎదుర్కొనేవాళ్లే. సునీల్ గవాస్కర్, సచిన్ టెండూల్కర్‌లు కూడా విమర్శలను ఎదుర్కొన్నవారే. కానీ కెప్టెన్సీ విషయంలో హార్దిక్ పాండ్యాపై విమర్శలు సరైనవి కావు.'అని ఇర్ఫాన్ పఠాన్ చెప్పుకొచ్చాడు.



# ఇది ఒక్కటి తింటే బరువుకు, డయాబెటిస్ కు చెక్,ఇంకా మరెన్నో ఆరోగ్య ప్రయోజనాలు!



మనం నిత్యం వంటలో ఉపయోగించే ఒక పదార్థం మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తుంది. అయితే దాని యొక్క ప్రయోజనాలను గురించి తెలుసుకుని దానిని వినియోగించుకోవడం అవసరం. సాధారణంగా మనం వంటలలో రుచికోసం ఉపయోగించే జీలకర్ర ఒక సుగంధ ద్రవ్యం. ఇది మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తుంది. జీలకర్రలో ఫుల్ పోషకాలు జీలకర్రలో విటమిన్ ఏ, విటమిన్ ఈ, విటమిన్ సి, విటమిన్ కే మరియు విటమిన్ ఎ6 ఉంటాయి. అంతేకాదు ఐరన్, మెగ్నీషియం, కాల్షియం తదితర పోషకాలు ఉంటాయి. జీలకర్రను మనం నిత్యం ఆహారంలో భాగంగా తీసుకుంటే అనేక ప్రయోజనాలు కలుగుతాయి. జీలకర్రలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన ఆరోగ్య రక్షణకు కీలకంగా పనిచేస్తాయి . జీలకర్ర మన జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. జీలకర్రతో డయాబెటిస్ కు చెక్ జీలకర్ర ఫుడ్ ఇన్ఫెక్షన్ ను తగ్గిస్తుంది. జీర్ణ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. గట్ హెల్త్ కు దోహదం చేస్తుంది. జీలకర్ర మధుమేహం యొక్క దీర్ఘకాలిక ప్రభావాన్ని అధిగమించటానికి దోహదం చేస్తుంది. జీలకర్రను నిత్యం ఆహారంలో భాగంగా చేసుకుంటే డయాబెటిస్ ను కంట్రోల్ చేయవచ్చు. జీలకర్ర ఇన్సులిన్ స్థాయిలను మెరుగుపరచడానికి ఉపయోగపడుతుంది. జీలకర్రతో రక్తంలో ఎల్డిఎల్ కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మన శరీరంలోని ట్రై గ్లిజరైడ్స్ తగ్గించడానికి కూడా జీలకర్ర దోహదం చేస్తుంది. జీలకర్రతో ఈ ప్రయోజనాలు కూడా జీలకర్ర మన శరీరంలో నొప్పులు, వాపులు తగ్గించడానికి ఉపయోగపడుతుంది. నిత్యం క్రమ పద్ధతిలో జీలకర్రను తీసుకుంటే ఇది మన కేంద్ర నాడీ వ్యవస్థ పైన కూడా ప్రభావాన్ని చూపించి మన జ్ఞావకశక్తిని మెరుగుపరుస్తుంది. ప్రస్తుతం మనలో చాలామంది ఐరన్ డెఫిషియన్సీ తో బాధపడుతున్నారు. అటువంటివారు ప్రతిరోజు ఒక టీ స్పూన్ జీలకర్రను ఆహారంలో తీసుకుంటే ఐరన్ లోపాన్ని నివారించడానికి వీలవుతుంది. అసలు సీక్రెట్స్ చెప్తున్న ఫిట్నెస్ ట్రైనర్స్! జీలకర్రతో బరువు తగ్గే అవకాశం జీలకర్రను ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇది క్యాన్సర్ నియంత్రణకు దోహదం చేస్తుంది. డయేరియాతో బాధపడే వారికి జీలకర్ర ఉపయోగించడం వల్ల రిలీఫ్ వస్తుంది. జీలకర్రతో శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గటమే కాకుండా బరువు తగ్గటానికి దోహదం చేస్తుంది. జీలకర్ర యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గా పని చేస్తుంది. ఇన్ని ప్రయోజనాలు ఉన్న జీలకర్రను మన ఆహారంలో భాగంగా చేసుకోవడం మంచిది.

# బరువు తగ్గాలంటే వీటిని అశ్రద్ధ చెయ్యొద్దు.. అసలు సీక్రెట్స్ చెప్తున్న ఫిట్నెస్ ట్రైనర్స్!



ఒబేసిటీ.. ప్రస్తుత సమాజంలో ఎక్కువ మంది ఒబేసిటీ తో బాధపడుతున్నారు. బరువు తగ్గడం కోసం నానా పాట్లు పడుతున్నారు. కొంతమంది తినడం మానేసి, డైటింగ్ చేస్తూ బరువు తగ్గడానికి ప్రయత్నం చేస్తుంటే, మరికొంతమంది జిమ్ లు, ఏరోబిక్స్ అంటూ పరుగులు పెడుతున్నారు. అయితే కొంతకాలం బరువు తగ్గినట్టే తగ్గి మళ్లీ విపరీతంగా బరువు పెరుగుతున్నారు. బరువు తగ్గాలంటే ఇలాగే తగ్గాలి ఇక బరువు తగ్గాలి అని భావించేవారు ముఖ్యంగా కొన్ని విషయాల మీద శ్రద్ధ పెట్టాలని ఫిట్నెస్ కోచ్ లు చెబుతున్నారు. ఎలా పడితే అలా తిని బరువు పెరిగి ఒక్కసారిగా బరువు తగ్గిపోవాలంటే ఎలా అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. ప్రతి దానికి ఒక ప్రొసీజర్ ఉంటుందని ఆ ప్రొసీజర్ ప్రకారమే బరువు తగ్గాలని సూచిస్తున్నారు. బరువు తగ్గాలంటే ఫుడ్ విషయంలో ఈ జాగ్రత్తలు అవసరం బరువు తగ్గాలి అని భావించే వారు, తప్పకుండా పాటించవలసిన సూచనలను తెలియజేస్తున్న వారు ఆహారం పైన దృష్టి పెట్టాలని చెబుతున్నారు. ఏమి తింటున్నాము.. ఎంత తింటున్నాం అనే దానిపైన శ్రద్ధ పెట్టాలి. పౌష్టికాహారం తినేలా చూసుకోవాలి. ప్రాసెస్ చేసిన ఆహారాన్ని కచ్చితంగా దూరం పెట్టాలి. ఎప్పుడు ఆకలేస్తే అప్పుడు ఎక్కువ మొత్తంలో ఆహారం తినడం మంచిది కాదు. ఈ ఆహారాలు వద్దు.. వ్యాయామం విషయంలో ఇలా చెయ్యొద్దు ఆహారం తీసుకునేటప్పుడు రెండు గంటలకు ఒకసారి చాలా మితంగా తినడం మంచిదని చెబుతున్నారు. ఆహారంలో చక్కెర పదార్థాలు, డీప్ ఫ్రై, నూనె పదార్థాలు, బయట ఫుడ్స్ తీసుకోకుండా ఉంటే మంచిది. ప్రతిరోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, అది కూడా ఒక పద్ధతి ప్రకారం చేయడం మంచి ఫలితాలను ఇస్తుంది. బరువు తగ్గాలని అతిగా వ్యాయామం చేయడం, ఆ తర్వాత సడన్ గా వ్యాయామాన్ని ఆపడం చేయడం మంచిది కాదు. కనుక వ్యాయామం విషయంలో కూడా ఒక నిర్దిష్టమైన ప్రణాళిక ప్రకారం చేయాలి. ఇక చాలామంది ఫుడ్ కంట్రోల్ చేసాం.. ప్రతిరోజు వ్యాయామం చేస్తున్నామని, మరొక ముఖ్యమైన విషయాన్ని మరిచిపోతారు. అది నిద్ర. బరువు తగ్గాలంటే ప్రశాంతమైన నిద్ర చాలా అవసరం. బరువు తగ్గాలని భావించేవారు ప్రతిరోజు కనీసం ఏడు నుంచి ఎనిమిది గంటల పాటు నిద్ర పోవాలి. బరువు తగ్గాలంటే ఇది కంపల్సరీ సరైన నిద్ర శరీరంలోని అనారోగ్య సమస్యలను తగ్గించి మనకు మంచి ఆరోగ్యాన్ని ఇస్తుంది. ఆరోగ్యంగా ఉన్నప్పుడు బరువు తగ్గడానికి చేసే ప్రయత్నం కూడా సఫలం అవుతుంది. ఏదైనా ఇక చేస్తే మంచిది కాదు. పద్ధతిగా చేస్తేనే ఫలితం ఉంటుందని ఫిట్నెస్ ట్రైనర్లు చెబుతున్నారు.

# సంతోషంగా ఉండాలనుందా? అయితే మీలో ఉండే హ్యాపీ హార్మోన్స్ గురించి తెలుసుకోండి!



చాలామంది జీవితంలో సంతోషంగా లేవని బాధపడుతూ ఉంటారు. జీవితంలో సంతోషంగా ఉండాలి అనుకునేవారు అన్నిటికంటే ముందు మన శరీరంలో ఉండే హార్మోన్లను గురించి తెలుసుకోవలసిన అవసరం ఉంది. అవును మన శరీరంలో సంతోషాన్ని ప్రేరేపించే హార్మోన్లు ఉంటాయి. మనం సంతోషంగా ఉండడానికి ఆ హార్మోన్లే కారణం. మన శరీరంలో ఉండే హ్యాపీ హార్మోన్లు ఏమిటి? అవి చేసే పని ఏమిటి? అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. మానవ శరీరంలో దూతల్లా పనిచేసే హార్మోన్లు సంతోషమే సగం బలం అంటారు. అటువంటి సంతోషం కోసం ప్రతి ఒక్కరూ తమకు ఇష్టమైన పనులు చేస్తారు. ఇష్టమైన వారితో మాట్లాడతారు. ఇష్టమైనట్టు బ్రతుకుతారు. ఈ అన్ని చర్యలు మన శరీరంలో హ్యాపీ హార్మోన్లను ప్రేరేపిస్తాయి. మన సంతోషానికి కారణమవుతాయి. మానవ శరీరంలో దూతలుగా పనిచేయడానికి, వివిధ జీవ సంబంధమైన విధుల్లో పాల్గొనడానికి హార్మోన్లు రసాయనాలను ఉత్పత్తి చేస్తాయి. శరీరంలో కీలకంగా హ్యాపీ హార్మోన్లు మన మానసిక స్థితిని నియంత్రించడానికి, మన శరీరానికి కావలసిన వివిధ పనుల్లో సహాయం చేయడానికి ఈ రసాయనాలు కీలక పాత్ర పోషిస్తాయి. మన శరీరంలోని కొన్ని హార్మోన్లు మనలో సంతోషం, సంతృప్తి వంటి సానుకూలమైన భావోద్వేగాలను పెంపొందించడానికి దోహదం చేస్తాయి. అటువంటి హార్మోన్లని హ్యాపీ హార్మోన్లు అంటారు.ప్రస్తుత మనం ఆ హ్యాపీ హార్మోన్ల గురించి తెలుసుకుందాం. డోపమైన్.. ఫీల్ గుడ్ హార్మోన్ హ్యాపీ హార్మోన్లలో ముఖ్యమైనది డోపమైన్. ఇది మన శరీరాన్ని సంతోషంగా ఉంచే హార్మోన్లలో ఒకటి. మన మెదడు లోని రివార్డ్ సిస్టంలో కీలక పాత్ర పోషించే న్యూరో ట్రాన్స్మిటర్ ఇది. దీనిని ఫీల్ గుడ్ హార్మోన్ అని అంటారు. ఈ హార్మోన్ మనం నేర్చుకోవడం, జ్ఞాపకశక్తి కలిగి ఉండడం, వంటి వాటితో పాటు మన మనసుకు నచ్చే ఆహ్లాదకరమైన భావాలకు అనుసంధానించబడి ఉంటుంది. సెరటోనిన్, ఆక్సిటోసిన్ లు చేసేది ఇదే హ్యాపీ హార్మోన్లలో మరొకటి సెరటోనిన్. ఇది కూడా ఒక న్యూరో ట్రాన్స్మిటర్. ఇది మానసిక స్థితి నియంత్రించడం, ఆకలి, నిద్ర, జ్ఞాపకశక్తి, జీర్ణక్రియ వంటి భావనలను మనకు కలిగిస్తుంది.హ్యాపీ హార్మోన్లలో మరొక ముఖ్యమైన హార్మోన్ ఆక్సిటోసిన్. ఈ ఆక్సిటోసిన్ నే ప్రేమ హార్మోన్ గా కూడా చెబుతారు. తల్లిదండ్రులు పిల్లల మధ్య సంబంధాలకు, భార్యాభర్తల మధ్య ప్రేమకు కీలకమైన హార్మోన్ ఇది. ఎండార్ఫిన్ లు కూడా సంతోషానికి కీలకం జీవిత భాగస్వామిపై ప్రేమను, నమ్మకాన్ని కలిగించే హార్మోన్. శారీరక ప్రేమతో ఆక్సిటోసిన్ స్థాయిలు పెరిగి మన సంతోషానికి కారణమవుతాయి. అందుకే దీనిని లవ్ హార్మోన్ అంటారు. హ్యాపీ హార్మోన్లలో ఎండార్ఫిన్లు కూడా ముఖ్యమైనవి . ఈ ఎండార్ఫిన్లు మన మనసులోని ఒత్తిడిని తగ్గించి, నొప్పి వంటి లక్షణాలను తగ్గించి, మనకు సంతోషాన్ని కలిగించేవిగా ఉంటాయి. ఈ హార్మోన్లు వ్యాయామం చేయడం, సెక్స్ చేయడం, ఇలా శారీరకంగా మనం చేసే కొన్ని చర్యల వల్ల ఉత్పత్తి అవుతాయి.

# రక్తంలో షుగర్ లెవల్స్ విపరీతంగా పెరిగినప్పుడు కనిపించే లక్షణాలివే!



దయాబెటిస్ ఉన్నవారు చాలామంది దయాబెటిస్ మందులను వాడుతున్నామని దయాబెటిస్ కంట్రోల్ లోనే ఉంటుందంటూ ఫీల్ అవుతూ ఉంటారు. అయితే దయాబెటిస్ కంట్రోల్ లో ఉందా లేదా? రక్తంలో చక్కెర లెవెల్స్ ఏ విధంగా ఉంటున్నాయి అనేది తరచుగా చెక్ చేసుకోవాలి. అలా చెక్ చేసుకోకపోతే ఒక్కోసారి ఇబ్బందిని ఎదుర్కోవలసి వస్తుంది. రక్తంలో షుగర్ లెవెల్స్ విపరీతంగా పెరిగిపోయిన తర్వాత కూడా చాలామందికి అది అర్థం కాదు. రక్తంలో షుగర్ లెవల్స్ పెరిగితే కనిపించే లక్షణాలు కనుక దయాబెటిస్ ఉన్నవారు ఎప్పుడు అప్రమత్తంగానే ఉండాలి. ఇక రక్తంలో షుగర్ లెవెల్స్ విపరీతంగా పెరిగితే ఎటువంటి లక్షణాలు కనిపిస్తాయి అనేది ప్రస్తుతం చూద్దాం. రక్తంలో షుగర్ లెవెల్స్ విపరీతంగా పెరిగితే తేలికపాటి నుండి తీవ్రమైన అనేక లక్షణాలు కనిపిస్తాయి. రక్తంలో షుగర్ లెవల్స్ బాగా పెరిగితే చిన్న పని చేసినా అలసటగా, బలహీనంగా అనిపిస్తుంది. రక్తంలో షుగర్ లెవల్స్ బాగా పెరిగితే విపరీతంగా దాహం అవుతుంది శరీరం మూత్రం ద్వారా అదనపు చక్కెరను బయటకు పంపడానికి ప్రయత్నిస్తుంది . ఈ క్రమంలో శరీరం డీహైడ్రేషన్ కు గురవుతుంది. ఫలితంగా దాహం పెరుగుతుంది.అంతేకాదు రక్తంలో షుగర్ లెవెల్స్ పెరిగితే తలనొప్పి వస్తుంది. చూపు అస్పష్టంగా కనిపిస్తుంది. అసలే షుగర్ లెవల్స్ కంట్రోల్ లో లేకుంటే జరిగేదిదే రక్తంలో ఉండే అధిక గ్లూకోజ్ కంటి లెన్స్ ను ప్రభావితం చేయడం వల్ల విజన్ బ్లర్ నెస్ వస్తుంది. ఇక బ్లడ్ షుగర్ లెవెల్స్ విపరీతంగా ఉంటే, వాటిని మనం పట్టించుకోకపోతే మరింత తీవ్రమైన లక్షణాలు కనిపిస్తాయి . కడుపునొప్పి, వికారం, వాంతులు, శ్వాస ఆడకపోవడం, చాలా కన్ఫ్యూజన్ గా ఉండడం, నోరు ఎండిపోవడం, నోటి దుర్వాసన వంటి లక్షణాలు కనిపిస్తాయి. షుగర్ తీవ్రమైతే ఈ ప్రమాదాలు.. జాగ్రత్త ఒక్కొక్కసారి హైపర్ గ్లైసిమిక్ స్థితి వచ్చి స్పృహ కూడా కోల్పోయే ప్రమాదం ఉంటుంది. విపరీతంగా షుగర్ లెవెల్స్ పెరగడం వల్ల నరాలు దెబ్బ తినడం, మూత్రపిండాల సమస్యలు రావడం, గుండె జబ్బులు రావడం, దృష్టి కోల్పోవడం వంటి తీవ్రమైన సమస్యలు కూడా వస్తాయి. కాబట్టి రక్తంలో షుగర్ లెవెల్స్ పెరగకుండా జాగ్రత్త పడాలి. ఈ లక్షణాలలో ఏ లక్షణం కనిపించినా వెంటనే అలెర్ట్ అవ్వాలి.

# డయాబెటిక్ న్యూరోపతి.. నరాల ఆరోగ్యానికి ఇవి తింటే మేలు!

మధుమేహం నరాలపై ప్రభావం చూపిస్తుంది. కొన్ని సమస్యలను కలిగిస్తుంది. దీనినే డయాబెటిక్ న్యూరోపతి అంటారు. డయాబెటిక్ న్యూరోపతి వల్ల అరికాళ్ళలో మంటలు నొప్పులు, నరాల నొప్పులు కలుగుతాయి. ఆహారంలో మార్పులు చేసుకోవడం ద్వారా ఈ పరిస్థితిని అదుపులో ఉంచుకోవచ్చు. మీ రోజువారీ ఆహారంలో మార్పులు చేర్చుకోవడం వల్ల మధుమేహంతో బాధపడేవారిలో నరాల ఆరోగ్యం మెరుగుపడుతుంది. డయాబెటిక్ న్యూరోపతి.. ఇవి తింటే మేలు డయాబెటిక్ న్యూరోపతి తో బాధపడేవారు ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలి. పాలకూర, బచ్చలి కూర, తోటకూర వంటి ఆకుకూరల్లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి నరాలు దెబ్బతినకుండా కాపాడతాయి. స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు లాంటి పండ్లలో కూడా యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. వీటిని మీ భోజనంలో చేర్చుకుంటే మంచిది. ఇవి నరాల ఆరోగ్యాన్ని కాపాడతాయి. ఈ ఆహారాలతో నరాల ఆరోగ్యం గింజలు, విత్తనాలలో ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్ ఇ ఉంటాయి. ఇవి నరాలు సరిగ్గా పనిచేయడానికి తోడ్పడతాయి. వాల్‌నట్స్, బాదం, అవిసె గింజలు నరాల ఆరోగ్యానికి మంచి ఎంపికలు. ఓట్స్, బ్రౌన్ రైస్ లాంటి సంపూర్ణ ధాన్యాలలో పీచు పదార్థం, ః విటమిన్లు ఉంటాయి. ఇవి కూడా నరాల ఆరోగ్యానికి చాలా మంచివి. ఈ ఆహారాలను అసలే మరచిపోవద్దు నరాల ఆరోగ్యానికి ఒమెగా-3 ఫ్యాటీ ఆమ్లాలు చాలా అవసరం. సాల్మన్, మాక్రెల్ లాంటి చేపల్లో ఇవి పుష్కలంగా దొరుకుతాయి. శాకాహారులు ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ కోసం చియా విత్తనాలు, వాల్‌నట్స్ తీసుకోవచ్చు. విటమిన్ ఆ కూడా ముఖ్యమైన పోషకం. సూర్యరశ్మి ద్వారా శరీరం సహజంగా విటమిన్ డిని ఉత్పత్తి చేస్తుంది. ఫోర్టిఫైడ్ పాలు, నారింజ రసం వంటి ఆహార పదార్థాల ద్వారా కూడా ఈ విటమిన్‌ను పొందవచ్చు. వీటిని తీసుకుంటే నరాల ఆరోగ్యం మెరుగుపడుతుంది పసుపులో కర్కుమిన్ అనే పదార్థం ఉంటుంది. దీనికి వ్యాధినిరోధక గుణాలు ఉన్నాయని అందరికీ తెలుసు. దీన్ని వంటల్లో వాడటం వల్ల నరాల ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. అల్లం కూడా ఇలాంటి మంచి గుణాలను కలిగి ఉన్న మరో దివ్య ఔషధం. దేనిని కూడా ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల నరాల ఆరోగ్యం మెరుగుపడుతుంది.

# రోజూ గోరు వెచ్చని నీళ్లను తాగుతున్నారా - ఇది తెలుసుకోవాలి...!!

శరీరానికి నీరు ఎంతో మేలు చేస్తుంది. అందునా గోరు వెచ్చని నీరు శరీరంలో జీవక్రియల పని తీరును మెరుగు చేస్తుంది. చాలా మంది ఉదయం లేచిన వెంటనే గోరు వెచ్చని నీరు తీసుకోవటం అలవాటు. ఆయుర్వేదం ప్రకారం రోజూ మనం గోరు వెచ్చని నీళ్లను తాగటం ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. జీర్ణక్రియ మెరుగు పడుతుంది. జీర్ణాశయంలో ఎంజైమ్‌ల ఉత్పత్తి సక్రమంగా కొనసాగుతుంది. దీంతో పాటుగా ఎన్నో ప్రయోజనాలు అందుతాయి. గోరు వెచ్చని నీళ్లను ఉదయం పరగడుపునే తాగితే సహజసిద్ధమైన క్లీన్సర్‌లా పనిచేస్తాయి. ఈ నీళ్లను తాగడం వల్ల శరీరంలో ఉన్న టాక్సిన్లు బయటకు పోతాయి. కిడ్నీలు సైతం శుభ్రంగా మారుతాయి. మూత్రం సాఫీగా జారీ అవుతుంది. మూత్ర పిండాలు ఆరోగ్యంగా ఉంటాయి. శరీరంలోని అవయవాలు శుభ్రంగా మారి మెరుగ్గా పనిచేస్తాయి. గోరు వెచ్చని నీళ్లను తాగితే పేగుల్లో మలం కదలికలు సులభతరం అవుతాయి. దీంతో మలబద్ధకం తగ్గిపోతుంది. గోరు వెచ్చని నీటి వల్ల శరీర మెటబాలిజం పెరుగుతుంది. బలపడుతున్న అల్పపీడనం, రెడ్ అలర్ట్ - రెండు రోజులు ఈ జిల్లాల్లో కుండపోత..!! గోరు వెచ్చని నీళ్లను తాగడం వల్ల రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. గోరు వెచ్చని నీళ్లను తాగితే మెదడుకు ఆక్సిజన్ సరఫరా పెరుగుతుంది. తలలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ నీళ్లను సేవించడం గొంతు నొప్పి, గొంతులో మంట, గరగర వంటి సమస్యలు ఉన్నవారు గోరు వెచ్చని నీళ్లను తాగుతుండాలి. దీంతో ఎంతో ఉపశమనం లభిస్తుంది.





# సినిమా






## బిపాసాకు మృణాల్ సారీ.. షాకింగ్ కారణం!

ఒకరి అందాన్ని పొగడటం వరకూ ఓకే కానీ, వ్యంగ్యంగానో వెకిలిగానో లేదా సరదాగానో ఒకరి అందాన్ని కామెంట్ చేస్తే మాత్రం దానికి కచ్చితంగా క్షమాపణలు చెప్పాల్సిందే. ఈరోజుల్లో ప్రతిదీ మారిపోయింది. ఒకరి అందం గురించి లేదా శరీరాకృతి గురించి మాట్లాడితే చట్టపరమైన చర్యలు కూడా తీసుకునేవాళ్లు ఉన్నారు. అయితే 'సీతారామం' బ్యూటీ మృణాల్ ఠాకూర్ ఓ సందర్భంలో స్టార్ హీరోయిన్ బిపాసాపై ఘాటైన వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యాఖ్యలకు సంబంధించిన త్రోబ్యాక్ వీడియో ఒకటి ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారుతోంది. ఈ వీడియోలో మృణాల్ తన సహనటుడితో సంభాషిస్తూ, ఎలాంటి అమ్మాయిని పెళ్లి చేసుకోవాలనుకుంటున్నావు? కండలు ఉన్న అమ్మాయిని పెళ్లి చేసుకుంటావా? అని ప్రశ్నించింది. అతడు అవును అనగానే... అయితే బిపాసాను పెళ్లి చేసుకో అని సూచించింది. బిపాసా కంటే తాను చాలా అందంగా ఉన్నానని కూడా మృణాల్ అంది. నిజానికి ఇది ఒక అబ్యూజ్. బిపాసాను తప్పుగా ప్రొజెక్ట్ చేయడం.. అందుకే ఈ వీడియో చూడగానే బిపాసా అభిమానులు మృణాల్ పై విరుచుకుపడ్డారు. ఈరోజుల్లో బలమైన మహిళలు ఒకరికొకరు ఆదరణ కలిగి ఉండాలని, మహిళలు శారీరకంగా, మానసికంగా బలంగా ఉండటానికి కండలు పెంచుకుంటే తప్పులేదని నెటిజనులు వ్యాఖ్యానిస్తున్నారు. అయితే ఈ మాటలకు మృణాల్ ఇప్పుడు క్షమాపణలు చెప్పింది. 19 వయసులో సరదాగా మాట్లాడాను. ఎవరినీ కించపరిచే ఉద్దేశం లేదు. కానీ ఒకరిని బాధ



కలిగించేలా ఒకరి శరీరాన్ని అవమానిస్తూ మాట్లాడకూడదని తెలుసుకున్నాను! అని మృణాల్ అంది. సరదాగా మాట్లాడినా అవి ఒకరికి ఎంత బాధను కలిగిస్తాయో తెలుసుకున్నానని, నేను అలా కాకుండా ఉత్తమంగా మాట్లాడాల్సిందని కూడా అంది. ప్రతి రూపంలోని అందానికి విలువ ఇవ్వడం తాను నేర్చుకున్నానని కూడా మృణాల్ చెప్పింది. గత వ్యాఖ్యలకు క్షమించండి.. ఈ వివాదాన్ని ఇక్కడితో ముగించండి అని మృణాల్ పేర్కొంది. మృణాల్ ఎవరో తెలియని రోజుల్లో కామెంట్ అది.. పాత వీడియోని కొత్తగా తెరపైకి తెచ్చి దానిని వైరల్ చేయడం ఇప్పుడు ట్రెండింగ్ గా మారింది.

## దేవర-2.. ఇదే నిజమైతే ఫ్యాన్స్ హ్యాపీ?



టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ వరుస సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. రీసెంట్ గా వార్-2 మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. బీ టౌన్ స్టార్ హీరో హృతిక్ రోషన్ తో కలిసి స్పై యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందిన మూవీలో యాక్ట్ చేశారు. బాలీవుడ్ డెబ్యూతో ఇప్పుడు థియేటర్స్ లో సందడి చేస్తున్నారు. ప్రస్తుతం కన్నడ ప్రముఖ దర్శకుడు ప్రశాంత్ నీల్ తో కూడా వర్క్ చేస్తున్నారు. ఆ సినిమా షూటింగ్ ఇప్పుడు శరవేగంగా జరుగుతుండగా.. వచ్చే ఏడాది థియేటర్స్ లో రిలీజ్ కానుంది. అదే సమయంలో తారక్ లైనప్ లో బోలెడు చిత్రాలు ఉన్నాయి. దీంతో మరి కొన్నాళ్లపాటు జూనియర్ ఎన్టీఆర్ కు అసలు ఖాళీ ఉండదని చెప్పాలి.

ఎన్టీఆర్ లైనప్ లో ఉన్న చిత్రాల్లో దేవర-2 ఒకటన్న విషయం తెలిసిందే. కొరటాల శివ దర్శకత్వంలో తారక్ నటించిన దేవర సినిమా ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ మూవీకి సీక్వెల్ ఉంటుందని అప్పుడే మేకర్స్ అనౌన్స్ చేశారు. కొరటాల శివ కూడా స్క్రిప్ట్ వర్క్ ను ఇప్పటికే కంప్లీట్ చేశారని కూడా తెలుస్తోంది. దీంతో త్వరలోనే మూవీ సెట్స్ పైకి వెళ్లనుందని ఈ మధ్య వార్తలు వచ్చాయి. కానీ ఇప్పుడు దేవర-2ను తారక్ పక్కన పెట్టారని నిర్ణయించుకున్నట్లు సోషల్ మీడియాలో ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. నీల్ మూవీ తర్వాత త్రివిక్రమ్, నెల్సన్ తో వర్క్ చేయాలని యోచిస్తున్నారని ఇప్పుడు నెట్టింట జోరుగా ప్రచారం జరుగుతోంది. అయితే ఆ విషయంలో వైరల్ గా మారగా, నెటిజన్లు స్పందిస్తున్నారు. అదే నిజమైతే.. పూర్తిగా ప్రాజెక్ట్ ను పక్కన పెట్టినా కొందరు ఫ్యాన్స్ కు గుడ్ న్యూస్ అని అంటున్నారు. నిజానికి దేవర మూవీ రిలీజ్ అయ్యాక సీక్వెల్ ఇక వద్దని అనేక మంది అభిమానులు అభిప్రాయపడ్డారు. రెండో భాగం అవసరం లేదని పలువురు కామెంట్లు పెట్టారు. ఆ తర్వాత సినిమా రద్దు అయిందని వార్తలు వచ్చాయి. అదే సమయంలో తారక్ మాత్రం దేవర-2 ఉంటుందని క్లారిటీ ఇచ్చారు. కొన్ని నెలల క్రితం మ్యాడ్ స్క్వేర్ ఈవెంట్ కు వచ్చి కూడా అదే విషయాన్ని చెప్పారు. దీంతో సినిమా ఉంటుందని అంతా ఓ నిర్ణయానికి వచ్చారు. ఇప్పుడు హోల్డ్ లో పెట్టారని టాక్ వినిపిస్తుండగా.. హ్యాపీగా ఫీల్ అవుతున్నారేమో. మరి చివరికి ఏం జరుగుతుందో వేచి చూడాలి.


## పుష్ప పాటకు బాలయ్య స్టెప్పులు



బాలయ్య మరోసారి తన ఎనర్జీతో అభిమానులను ఉర్రూతలూగించారు. ప్రముఖ నిర్మాత, 'ఆహా' ఓటీటీ అధినేత అల్లు అరవింత్ కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొన్న బాలయ్య, వేదికపై తెగ సందడి చేశారు. ఈ ఈవెంట్‌లో బాలయ్య, అరవింద్ సహా పలువురు ప్రముఖులు ఫుల్ ఫార్మల్ డ్రెస్‌లో స్టేజ్ పై కనిపించారు. మరింత విశేషం ఏంటంటే, వీరంతా మెడలో నిమ్మకాయల హారాలు ధరించి కనిపించారు. ఇక ఈ కార్యక్రమంలో పుష్ప2కి సంబంధించిన ఎనర్జిటిక్ పాట ప్లే అయ్యే క్రమంలో, బాలయ్య తనదైన స్టైల్‌లో తొడకొడుతూ, చిల్ అవుతూ ఆడియన్స్‌కి వినోదం పంచారు. ఇక వేదికపై ఉన్నవారందరూ 'పుష్ప' సినిమా సిగ్నేచర్ మూవ్‌ను రిపీట్ చేస్తూ సర్‌ప్రైజ్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'బాలయ్య బాబు తగ్గేదేలే!' అంటూ నెటిజన్లు కామెంట్లు- పెడుతున్నారు. 'ఆహా'లో బాలయ్య హోస్ట్‌గా బాగా హిట్ అయిన టాక్ షో 'అన్‌స్టాపబుల్ విత్ ఎన్బీకే' కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ షో ద్వారా బాలయ్య టీ-వీ ఆడియన్స్‌కూ మరింత దగ్గరయ్యారు. ఈ నేపథ్యంలో, బాలయ్య - అల్లు అరవింద్ ఒకే వేదికపై కనిపించడం ఫ్యాన్స్‌కు హుషారు తెప్పించింది. వీరిద్దరూ కలసి ఓ సినిమా చేయాలన్న డిమాండ్ సోషల్ మీడియాలో ఊపందుకుంటోంది.

## సైమన్ మిస్ 'ఫైర్'..?

కింగ్ నాగార్జున వర్సటాలిటీకి కేరాఫ్ అడ్రస్ గా మారారు. కెరీర్ పీక్స్ లో ఉన్న టైం లోనే డివోషనల్ సబ్జెక్ట్ తో సినిమాలు చేసి ఆడియన్స్ ని అలరించాడు నాగార్జున. ఇక ఇప్పుడు మరోసారి సపోర్టింగ్ రోల్, విలన్ రోల్స్ చేస్తూ షాక్ ఇస్తున్నారు నాగ్. కుబేర సినిమాలో దీపక్ రోల్ లో నాగార్జున సర్‌ప్రైజ్ చేశారు. శేఖర్ కమ్ముల ఎలా నాగార్జునని ఆ రోల్ కి ఒప్పించారన్నది ఇంట్రెస్టింగ్ పాయింట్ అయ్యింది. ఐతే ఆ రోల్ వేరే వాళ్లు చేస్తే జస్ట్ ఒక మంచి రోల్ అయ్యేది కానీ నాగార్జున లాంటి స్టార్ చేశాడు కాబట్టే కుబేరకు అది హెల్ప్ అయ్యింది. సైమన్ పాత్రలో నాగార్జున షాక్.. ఇక అదే తరహాలో కూలీ సినిమాలో సైమన్ పాత్రలో నాగార్జున షాక్ ఇచ్చాడు. లోకేష్ ఈ రోల్ లో నాగార్జునని ఒప్పించాలని దాదాపు ఏడెనిమిది సార్లు నాగార్జునకి కథ చెప్పారట. ఫైనల్ వెర్షన్ నాగార్జునని సాటిస్ఫై చేసింది. ఐతే సైమన్ రోల్ లో నాగార్జున స్టైల్ అదిరిపోయింది. కానీ సినిమా చూసిన అక్కినేని ఫ్యాన్స్ డిజప్పాయింట్ అవుతున్నారు. సినిమాలో నాగార్జునని ఎంత రేంజ్ కి లేపారో సెకండ్ హాఫ్ అసలు ఆ రేంజ్ కంక్లూజన్ ఇవ్వలేదు. రజనీ, నాగార్జున ఫేస్ ఆఫ్ సీన్స్ కూడా సరిగ్గా పండలేదు. నాగార్జున వరకు ఈ విలన్ రోల్ ఎంజాయ్ చేస్తూ చేశారు. కానీ ఫ్యాన్స్ మాత్రం కాస్త నిరాశ చెందారు. అదీగాక కూలీ సినిమాలో మిగతా క్యారెక్టర్స్ ని లోకేష్ సరిగా వాడుకోలేదు. ఆ ఇంపాక్ట్ కూడా కూలీ రిజల్ట్ మీద పడింది సోలో హీరోగా సినిమా చేస్తే ఫ్యాన్స్ సాటిస్ఫై.. నాగార్జున సైమన్ రోల్ ఫైరా.. మిస్ ఫైరా అన్నది పక్కన పెడితే ఈ సినిమాతో నాగార్జున ఇక మీదట ఇలాంటి రోల్స్ జోలికి వెళ్లకపోతే



బెటర్ అనే ఫ్యాన్స్ ఫీల్ అవుతున్నారు. సోలో హీరోగా సినిమా చేస్తే ఫ్యాన్స్ సాటిస్ఫై అవుతారు. ఒకవేళ మరీ అంతగా చేయాలని ఉంటే మల్టీస్టారర్ సినిమాలు చేయొచ్చు అంతేకానీ ఇలా సాక్రిఫైజ్ రోల్స్, విలన్ రోల్స్ వద్దే వద్దని అంటున్నారు అక్కినేని ఫ్యాన్స్. మరి నాగార్జున వారి రిక్వెస్ట్ లను ఏమేరకు పరిగణలోకి తీసుకుంటాడన్నది చూడాలి. నాగార్జున దీపక్, సైమన్ రోల్స్ వెరైటీగా అనిపించినా ఆయన స్టార్ డం కి అవి సూటవ్వలేదన్న మాట మాత్రం వాస్తవం. నా సామిరంగ సినిమాతో సూపర్ హిట్ అందుకున్న నాగార్జున సోలో సినిమా ఏది ఫైనల్ చేయలేదు. మరోపక్క సెప్టెంబర్ ఫస్ట్ వీక్ నుంచి బిగ్ బాస్ సీజన్ 9 వస్తుంది. మరి నెక్స్ట్ నాగ్ అటెంప్ట్ ఏంటన్నది చూడాలి.

## రోలెక్స్ దరిదాపుల్లో కూడా రాలేదు..!

రజనీ కూలీ సినిమా నిన్నంతా మిక్సెడ్ టాక్ తో మాట్లాడుకున్నారు. కానీ లోకేష్ కనకరాజ్ ఇంత పెద్ద భారీ స్టార్ కాస్ట్ పెట్టి ఎందుకు అంత పేలవమైన పనితనం చూపించాడు అన్నది చర్చిస్తున్నారు. అంతేకాదు ఖైదీ, విక్రం తీశాడని అతని మీద మనమే ఎక్కువ అంచనాలు పెట్టుకున్నావేమో అని కూడా మాట్లాడుతున్నారు. కూలీ విషయంలో అన్ని వేళ్లు లోకేష్ వైపే చూపిస్తున్నాయి. ఐతే ఈ సినిమాలో దాహా రోల్ లో అమీర్ ఖాన్ ని తీసుకున్నాడు లోకేష్. అమీర్ ఖాన్ రెమ్యూనరేషన్ లేకుండానే .. సినిమా అనగానే అమీర్ ఖాన్ మిగతా విషయాలేవి పట్టించుకోకుండానే ఓకే అనేశారట. ఈ సినిమా కోసం అమీర్ ఖాన్ ఎలాంటి రెమ్యునరేషన్ కూడా తీసుకోలేదట. ఐతే ఫలితం బాగుంటుందనే ఉద్దేశ్యంతో అమీర్ ఇలా చేసి ఉండొచ్చు. ఎందుకంటే విక్రం సినిమాలో సూర్య చేసిన రోలెక్స్ రోల్ కి భారీ రెస్పాన్స్ వచ్చింది. సూర్య రోలెక్స్ తో పోలుస్తూ అమీర్ దాహాని ప్రమోట్ చేశారు. కానీ సినిమా చూశాక రోలెక్స్ కాదు దాని దరిదాపుల్లో కూడా ఈ రోల్ లేదనిపించింది. ఎందుకంటే దాహా అమీర్ ఖాన్ ని మిస్ యూజ్ చేశాడు లోకేష్. అతని లుక్ నుంచి అంతా వేస్ట్ అనిపించింది. అమీర్ ఖాన్ ని తీసుకునే వరకు బాగా కష్టపడిన లోకేష్ ఆయన్ను వాడుకోవడం లో మాత్రం విఫలమయ్యాడు. అమీర్ ఖాన్ కూడా కూలీ సినిమాపై మంచి ఆసక్తితో పనిచేశాడు. కానీ ఆడియన్స్ నుంచి మాత్రం అమీర్ ఖాన్ ని లోకేష్ సరిగా యూజ్ చేసుకోలేదని అనుకుంటున్నారు. స్టార్ తాలూకా ఇమేజ్ ని మాత్రం మ్యాచ్ చేయలేదు.. లోకేష్ తను రాసుకున్న సీన్స్ కి బడా స్టార్స్ ని పెట్టాలనుకోవడం వరకు ఓకే కానీ ఆ స్టార్ తాలూకా ఇమేజ్ ని మాత్రం మ్యాచ్ చేయలేకపోయాడు. ఒక సాధారణ పాత్రలకు స్టార్స్ ఎందుకన్నది లోకేష్ ఆలోచించాల్సిన అవసరం ఉంది.



